# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 12 ఫిబ్రవరి 2024


## నేడు కలెక్టరేట్లో జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం

### జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్

**రాయచోటి, ఫిబ్రవరి 11, ప్రభాత వార్త :**

ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు ఈనెల 12న సోమవారం ఉదయం 10 గంటల నుండి జగనన్నకు చెబుదాం - స్పందన అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని రాయచోటి అన్నమయ్య జిల్లా కేంద్రంతో పాటు గ్రామ మండల, డివిజన్ స్థాయిలో కూడా యధావిధిగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ విజ్ఞప్తులను సంబంధిత గ్రామ, మండల డివిజన్‌లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. ముఖ్యంగా మండల డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కానీ అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే స్పందనకు రాగలరని తెలిపారు. అలాగే స్పందన కార్యక్రమాన్ని ప్రారంభానికి ముందు సోమవారం ఉదయం 9.45 గంటలకు అధికారులతో స్పందన పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష సమావేశం నిర్వహిస్తామన్నారు. స్పందనకు సంబంధించి ఎస్ఎల్ఏ పరిధి దాటిన దరఖాస్తులు అన్నింటిని వెంటనే పరిష్కరిస్థిరమైన అభివృద్ధి లక్ష్యాలపై కూడా సమీక్షిస్తామన్నారు. అధికారులతో సహా స్పందనలో పాల్గొనే ప్రతి ఒక్కరూ కోవిడ్ ప్రోటోకాల్ తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.



ఆదివారం ఉదయం తమిళనాడు రాష్ట్రం, చెన్నయ్ పట్టణంలోని భగవాన్ శ్రీశ్రీశ్రీ రామదూత స్వామి వారి ఆశ్రమం నందు స్వామివారి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని వారి ఆశీస్సులు తీసుకున్న రాయచోటి నియోజకవర్గ టిడిపి యువ నాయకులు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

### మంగంపేట ముగ్గురాయి

# కనుమరుగు కానుందా..?

### - వదంతులతో విచారం వ్యక్తం చేస్తున్న కార్మికులు, ఉద్యోగులు, గ్రామస్థులు



**ఓబులవారిపల్లె, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**

మంగంపేట పేరు వినగానే ముగ్గురాయి గుర్తుకొస్తుంది. అయితే ఈ ముగ్గురాయి గనులు వ్యాపారం ఎంతో మందిని కోటేశ్వరులను చేసింది. మరికొంత మందిని ముఖ్యమంత్రులుగాను, మంత్రులుగాను రాష్ట్రాన్ని శాసించే నాయకులుగా తీర్చిదిద్దింది. అయితే ప్రపంచ దేశాలనే నువ్వులు పొడిచేలా ప్రపంచ మార్కెట్ మంగంపేట ముగ్గురాయి శాసించింది. ఎక్కడా లేని విధంగా గ్రావిటి నాణ్యత అన్నిటికీ రారాజుగా మంగంపేట ముగ్గురాయి శాసించింది. ఈ నేపథ్యంలో కొందరు నాయకులు ప్రభుత్వాలు అలసత్వం వల్ల రాత్రి, పగలు తేడా లేకుండా గతంలో గనుల నుంచి ముగ్గురాయిలు తవ్వకాలు మొదలు పెట్టి ఉత్పత్తిని సారా స్థాయికి చేర్పించి దీమా గత కొద్ది సంవత్సరాలు కోట్లాది రూపాయలు ఏపీఎండీసీ సంస్థకు లాభాలు చేకూర్చడంతో పాటు ఏపీ రాష్ట్రాన్ని ప్రపంచ దేశాలలో ఖ్యాతిని గడించింది. అదే ముగ్గురాయి 2, 3 సంవత్సరాలలో కనుమరుగు కాబోతుందా అని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు విశ్లేషకులు కూడా ముగ్గురాయి కనుమరుగు కాబోతుందని సమాచారం రూపొందుకుంటుందని తెలుస్తోంది. అలాగే జరిగితే ఏపీఎండీసీ సంస్థలు నమ్ముకొని ఉన్న కార్మికులు, ఉద్యోగులు వందల మంది గ్రామస్థులు యంత్రాలను కొనుగోలు చేసి జీవనోపాధి పొందుతున్న వారు రోడ్లను పడే ప్రమాదం అతి దగ్గరలో ఉన్నట్లు చెప్పున కోటి టన్నులు గుత్తేదారులకు కాంట్రాక్టర్లకు టెండర్ల ద్వారా అమ్మకాలు శ్రీకారం చుట్టినట్లు తెలిసిన విషయమే ఏది ఏమైనా మంగంపేట ఏపీఎండీసీ ప్రమాదంలో పడే అవకాశాలు మిన్నంటాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రభుత్వం పునరాలోచించి బ్లాక్ సీల్ వెరైటీస్‌లో దాగి ఉన్న విలువైన పుల్లరిన్ ఖనిజాన్ని వెలికి తీసి అభివృద్ధి చేస్తే మరో వంద సంవత్సరాల పాటు రాష్ట్రానికి ఆదాయ వనరులు చూపిస్తూ వేలాది మందికి ఉపాధి కల్పతరువు అవుతుందని పలువురు మేధావులు ఆర్థిక విశ్లేషకులు ఎస్వీ యూనివర్శిటీ మరియు సైంటిస్టులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతుందన్నారు.

## అధిక వసూళ్లు మీసేవ సెంటర్లు

**రాజంపేట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సకల సేవలను ఒకే చోట పొందేందుకై ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన స్థలం మీ సేవా కేంద్రం. ఇంత వరకు బాగానే ఉన్నా ప్రభుత్వం ఇర్ణయించిన ధరలకే సేవలు అందించాల్సిన బాధ్యత మీసేవా కేంద్రాలపై ఉన్నప్పటికీ తమ ఇష్టానుసారం వ్యవహరించడం అధిక వసూలుతో ప్రజలను ఇబ్బంది పెట్టడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. ప్రభుత్వం నిర్ణయించిన రుసుము పట్టికను ప్రదర్శించి తదనుగుణంగా ఫీజును వసూలు చేయాల్సి ఉంది. అయితే చిట్వేలి మండల పరిధిలో ఉన్న పలు చోట్ల మీ సేవా కేంద్రాలలో బాధితులు తాము పొందే ఎసేవల రసీదులో ఓ రకమైన ధర ఉన్నప్పటికీ అదనంగా పైకము ఇవ్వాల్సి వస్తోందని వాపోతున్నారు. ఆధార్ కార్డు చిన్న పాటి మార్పులకు వంద రూపాయలు వసూలు చేస్తున్నారని తిరిగి కొత్త ఆధార్‌కార్డును ఇచ్చే క్రమంలో అదనంగా మరో వంద తీసుకుంటున్నారని బాధను వ్యక్తం చేస్తున్నారు. గతంలో వయోపరిమితి సడలింపులో సంవత్సరానికి రూ.వెయ్యి చొప్పున ఆర్జించిన ఘనత చిట్వేలిలో కోకొల్లలు. ఇంత జరుగుతున్నా నిరోధించాల్సిన మండల అభివృద్ధి అధికారి, ఉన్నత స్థాయి అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించడం ఏమిటని ప్రజలు వాపోతున్నారు. నిర్ణయించిన ధరలకే అన్ని రకాల సేవలు అందుబాటులో లభించేటట్లు మీ సేవా కేంద్రాల నిర్వ హణపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



# ఆక్రమించు...ఆపై విక్రయించు

### ఏటికి ఎసరు-కోట్లకు పడగలెత్తుతున్న అక్రమార్కులు



యేట్లో ఏర్పడిన అక్రమ నిర్మాణాలు, ప్లాట్లు

**రాజంపేట, రైల్వేకోడూరు అర్బన్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:**

అక్రమార్కులు దేనిని వదలడం లేదు. ప్రభుత్వ భూములు మొదలుకొని కొండలు, గుట్టలు, వాగులు, వంకలు సైతం ముందే కబ్జా చేసేసారు. ఇక మిగిలి ఉన్న చెరువులు, నదులు, ఏర్లను సైతం లెక్కచేయకుండా అక్రమార్కులు పట్టపగలే ఆక్రమించేస్తున్నారు. ఇది ఎక్కడో కారు నియోజకవర్గ కేంద్రమైన రైల్వేకోడూరు పట్టణా నికి నడిబొడ్డున ఉన్న గుంజను నదిని, దాని పోరంబోకు స్థలాన్ని ఆక్రమించేందుకు అక్రమార్కుల కన్నుపడింది. దీంతో "ముందు ఆక్రమించు-ఆపై ప్లాట్లు వేపి దర్జాగా విక్రయించు" అను చందంగా అక్రమార్కులు వ్యవహరిస్తున్నారు. గుంజను నది అక్రమార్కులను పడగలెత్తేటట్లు చేసిందని అనడంలో ఏమాత్రం సందేహం లేదు. ఈ ఆక్రమణలకు, ఆక్రమన దారులకు ఒకవైపు పంచాయతీ, మరోవైపు రెవెన్యూ, మూడోపక్క ఇరిగేషన్ శాఖల అధికారులే వీరికి అండగా నిలుస్తున్నట్లు గుంజను నదిలో నిర్మిస్తున్న అక్రమ కట్టడాలు, అక్కడ ఏర్పాటు చేసి లక్షలాది రూపాయలతో విక్రయించి వందల కోట్లకు పడగలెత్తేలా సహాయపడటంలో వీరి వంతు వీరు కృషి చేస్తున్నట్లు అక్కడ ఉన్న ప్లాట్లు కట్టడాలు ద్వారా తెలుస్తుంది. రైల్వేకోడూరు పరిధిలోని నది పోరంబోకు భూములు సర్వేనెంబర్ 1599ఏ లో 101.80 ఎకరాల భూములు ఉన్నాయి. ఇందులో 50 ఎకరాల మేర కబ్జా చేసిన కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారాలు సిండికేట్‌గా మారి, రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు ముమ్మరంగా చర్చలు జరుగుతున్నాయి. నది పోరంబోకు భూములపై రైల్వేకోడూరుకు చెందిన ఒకరు డబ్ల్యూపి నెంబర్ 21836-2015-2016-2017 హైకోర్టులో దాఖల చేసి, నది పోరంబోకు స్థలాలను స్వాధీనం చేసుకోవాలని కూడా సంబంధిత శాఖలకు హైకోర్టు ఆదేశాలు ఇచ్చినట్లు కూడా తెలుస్తుంది. ఆ తరువాత లోకాయుక్తలో కూడా కేసు నెంబర్ 24 18-2015 ఫిర్యాదు చేసినట్లు కూడా తెలిసింది. లోకాయుక్త కూడా కేసును విచారించి సంబంధిత అధికారులను స్వాధీనం చేసుకోవాలని ఆదేశించినట్లు తెలిసింది. అయినా కోడూరులో కబ్జా పర్వం ఆగలేదు. దొంగ పత్రాలు, తప్పుడు సర్వే నెంబర్లు వేసి కట్టడాలు చేయడం జరుగుతుంది. నది పోరంబోకు భూములు సుమారు 30 ఎకరాలను, తప్పుడు సర్వే నెంబర్ 2042-1,2,3,4 ల ను 2086గా సృష్టించి మరో 20 ఎకరాలు రిజిస్ట్రేషన్ చేయించినట్లు కూడా తెలు స్తుంది. సర్వే నెంబర్ 635 వేసి 75 సెంట్లు నది పోరంబోకు స్థలాన్ని స్వాధీనం చేసుకుని ప్లాట్లు వేసి, రోడ్లు వేసి విద్యుత్ లైన్లు లాగి దర్జాగా కోట్లల్లో విక్రయాలు చేస్తున్నట్లు తెలుస్తుంది. అయితే ఆ స్థలాన్ని కాపాడేందుకు రెవెన్యూ శాఖ అధికారులు హెచ్చరిక బోర్డు కూడా ఏర్పాటు చేయడం జరిగింది. అయితే బోర్డును ఆసరా చేసుకుని కూడా అక్రమార్కులు ఈ స్థలాన్ని కబ్జా చేసి, విక్రయించి కోట్లాది రూపాయలు సంపాదిస్తున్నట్లు తెలుస్తుంది. మౌసూరు వారి పల్లి మొదలుకొని చిట్వేలి రోడ్డు వరకు నది పోరంబోకు స్థలాలను ఆక్రమించి, అక్రమంగా వందల కోట్లకు విక్రయించి, అక్రమ నిర్మాణాలు కూడా చేపడుతున్నట్లు తెలుస్తుంది. గంజనం నదికి దగ్గర్లో అరకొర ప్లాట్లను కొనుగోలు చేసి దాని పక్కన ఉన్న అంతకు నాలుగు రెట్లు ప్రభుత్వ గుంజను నది పోరం బోకు స్థలాన్ని ఆక్రమించుకుని తప్పుడు రికార్డులు సృష్టించి రిజిస్ట్రేషన్లు చేయించుకున్నట్లు కూడా తెలుస్తుంది. దీంతో రియల్ ఎస్టేట్ వ్యాపారుల మధ్య విభేదాలు వచ్చి వాటితో నియోజకవర్గం లోని కొన్ని మండలాల అధి నాయకులు కూడా చేతులు కలిపి డివిజన్ స్థాయి అధికారుల వరకు ఫిర్యాదులు చేయించినట్లు తెలిసింది. దీంతో వీరి మధ్య విభేదా లు ముదిరి నిర్మాణంలో ఉన్న గోడలతో పాటు పిల్లర్లను కూడా పడదోసినట్లు కూడా తెలిసింది. రైల్వే కోడూరు పట్టణంలో లైసెన్సులు లేని కొంతమంది డాక్యు మెంట్ రైటర్లు తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించడం, తప్పుడు సర్వే నెంబర్లు వేయించడంతో ఇక్కడ ఉన్న స్థిరాస్తులు, పోరంబోకు స్థలాలు రిజిస్టర్ చేయిం చేందుకు కూడా వెనుకాడటం లేదని తెలుస్తుంది. కొంతమంది స్టాంపు రైటర్లక భారీగా ముడుపులు అందిస్తే ఎలాంటి భూములనైనా కబ్జా స్థలాలను తప్పుడు రికార్డులు సృష్టించి పుల్లంపేటలో రిజిస్టర్ చేయించిన దాఖలాలు కూడా ఉన్నట్లు తెలుస్తుంది. ఈ క్రమంలో మౌసూరు వారి పల్లె ప్రధాన రహదారి పక్కన ఉన్న ప్రవేటు మార్కెట్ యార్డు పక్కనే ఖాళీగా ఉన్న సుమారు 50 సెంట్లు ప్రభుత్వ భూమిని కాజేసేందుకు కూడా ప్రయత్నాలు ముమ్మరంగా జరుగుతున్నట్లు తెలు స్తుంది. ఈ విషయమై సంబంధిత అధికారులు రెవెన్యూ ఇరిగేషన్ వారిని వివరణ కోరెందుకు ఫోన్ ద్వారా ప్రయత్నించగా వారు స్పందించలేదు.




అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డు

# అటకెక్కిన సిద్ధవటం రోడ్ల విస్తరణ

### రోడ్ల విస్తరణపై పట్టించుకోని అధికారులు, ప్రజా ప్రతినిధులు




**సిద్ధవటం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:**

మట్లి రాజులు సిద్ధవటం కేంద్రంగా చేసుకొని పరిపాలన కొనసాగించారు అనంతరం సిద్ధవటం జిల్లా కేంద్రంగానూ తర్వాత సిద్ధవటం జిల్లా కేంద్రంగానూ తరువాత తాలుకాగాను చివరికి మండల కేంద్రంగా ఏర్పడింది ఇంత ఘన చరిత్ర కలిగిన సిద్ధవటంకు అభివృద్ధిలో మాత్రం ఆమడ దూరంలో ఉంది సిద్ధవటం మండల కేంద్రంలో గత కొన్ని సంవత్సరాల క్రిందట రోడ్ల విస్తరణలో భాగంగా ప్రధాన రహదారి ఇరువైపులా ఉన్న గృహాలను దుకాణాలను జెసిబి యంత్రాలతో తొలగించి సంవత్సరాలు కావస్తున్న రోడ్ల విస్తరణ ఏ మాత్రం జరగక ఎక్కడ వేసిన గొంగిళి అక్కడే ఉన్నట్లు ఉంది సిద్ధవటం బస్టాండ్ లో దుకాణాలు పెట్టుకొని జీవనం సాగిస్తున్న కొంతమంది రోడ్ల విస్తరణలో భాగంగా దుకాణాలు తొలగించి సంవత్సరాలు కావస్తున్న రోడ్ల విస్తరణ జరగలేదని మా వ్యాపారాలు కూడా దెబ్బతిన్నాయని చిరు వ్యాపారస్తులు మండిపడ్డారు ఈ రహదారి గుండా బద్వేల్ పోరుమామిళ్ళ, విజయవాడ, గుంటూరు, నెల్లూరు పలు పట్టణాలకు ప్రయాణం చేసే వారికి అతి తక్కువ సమయంలో ఆయా ప్రాంతాలకు చేరుకొవ్వు ఎన్ని ప్రభుత్వాలు మారిన సిద్ధవటం అభివృద్ధి పై శ్రద్ధ చూపే వారు కరువయ్యారు ఎలక్షన్ వచ్చినప్పుడు వాగ్దానాలు చేస్తారే తప్ప గెలిచిన వెంటనే కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు ఇప్పటికైనా ఇటు ప్రభుత్వ అధికారులు అటు ప్రజాప్రతినిధులు అభివృద్ధికి సహకరించాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

## సమాచార హక్కు చట్టం నోటీసు బోర్డు ఏర్పాటు అయ్యేనా?




**సిద్ధవటం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:**

సిద్ధవటం మండల రెవెన్యూ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం 2005 సెక్షన్ 4(4) ప్రకారం సహాయ/ప్రజా సమాచార అధికారి పేరు హోదా, అప్పిలేట్ అధికారి పేరు, హోదా వంటి వివరాలతో కూడిన నోటీసు బోర్డును పొందపరచకపోవడంతో సమాచార హక్కు చట్టం 2005పై ప్రజలలో అవగాహన కొరవడింది. అసలు ఆర్‌టిఐ చట్టం తాసిల్దార్ కార్యాలయానికి వర్తిస్తుందా లేదా అనేది కూడా కొందరిలో అనుమానాన్ని రేకెత్తిస్తున్నది. సమాచార హక్కు చట్టాన్ని ప్రజలందరికీ చేరువ చేసి ప్రజలలో చైతన్యాన్ని కలిగించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా అని పలువురు బహిరంగానే తెలుపుతున్నారు ఆర్‌టిఐ చట్టం మొదలైనప్పటి నుంచి ఇప్పటివరకు ఎన్నో విజయాలను సాధించడమే కాక కుంభకోణాలను అధికారుల అవినీతిని వెలుగులోకి తీసుకరావడం జరిగింది అటువంటి చట్టాన్ని నీరు కార్చటం సమంజసం కాదని మండల రెవెన్యూ కార్యాలయం కు వచ్చే ప్రజలు తెలుపుతున్నారు ఇప్పటికైనా మండల రెవెన్యూ కార్యాలయంలో ఆర్.టి.ఐ చట్టం గురించి నోటీసు బోర్డును ఏర్పాటు చేసే విధంగా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు తెలుపుతున్నారు.

## బోర్డు తిప్పేసిన బట్టల వ్యాపారి

### రూ.కోటన్నరకు పైగా కుచ్చుటోపి

### పోలీసులను ఆశ్రయించిన బాధితులు



పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేస్తున్న బాధితులు

**మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :**

మదనపల్లె పట్టణంలోని ఎన్‌టిఆర్ సర్కిల్ వద్ద హోల్‌సేల్ బట్టల వ్యాపారం చేస్తున్న రామ్మోహన్‌రెడ్డి బోర్డు తిప్పేశాడు. స్థానిక వ్యాపారుల వద్ద రూ.కోటి న్నరకు పైగా అప్పు చేసి తిరిగి చెల్లించకుండా అదృశ్యమయ్యాడు. కొంత కాలంగా రామ్మోహన్‌రెడ్డి వ్యాపారులకు అప్పు చెల్లించకపోవడంతో బాధితులు పలుమార్లు రామ్మోహన్‌రెడ్డికి ఫోన్ చేసినా ఫలితం లేకపోవడంతో ఆయన ఆచూకీ కోసం గాలించారు. చివరకు తన స్వగ్రామమైన పెద్దమండ్యం మండలం, మందలవారిపల్లె(బండ్రేవు)కు వెళ్ళి విచారించగా ఆయన అక్కడ కూడా లేకపోవడంతో మోసపోయామని భావించారు. చేసేది లేక మదనపల్లె టూటౌన్ పోలీసులను ఆశ్రయించి జరిగిన మోసంపై ఆదివారం సతీష్‌కుమార్, సురేష్‌కుమార్‌రెడ్డి, పద్మావతి, ఫిరోజ్‌బాష ఫిర్యాదు చేశారు.

### బెంగుళూరులో ఐటీ, సాఫ్టువేర్ ఉద్యోగులతో

## తెలుగుదేశం పార్టీ జాతీయనేత కిశోర్‌కుమార్‌రెడ్డి నల్లారి భేటి

### రాష్ట్రంలో కూల్చిన ప్రజావేదిక పునాదిరాళ్లు వైసీపీ పతనానికి సమాధిరాళ్లు కావాలి

**పీలేరు, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త**

బెంగుళూరులోని పీలేరు నియోజకవర్గానికి చెందిన ఐటీ అండ్ సాఫ్టువేర్ ఉద్యోగస్తులతో తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి ఆదివారం సమావేశమైయ్యారు. బెంగుళూరు మహానగరం వైట్‌ఫీల్డు వైదేహీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ కళాశాలలో పీలేరుకు చెందిన మహమ్మద్‌రఫీ ఆధ్వ ర్యంలో వారి పిలుపుమేరకు కిశోర్‌కుమార్‌రెడ్డి హాజరైయ్యారు. ఈ కార్యక్రమానికి బెంగుళూరు నగరంలో ఉన్న నియోజకవర్గంలోని 500 మంది సాఫ్టువేర్ ఉద్యోగులు హాజరైయ్యారు. కిశోర్‌కుమార్‌రెడ్డితో పాటు పీలేరు పలు ప్రాంతాల నుంచి పలువురు ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిశోర్ కుమార్‌రెడ్డిని పూల బుక్కేలతో స్వాగతం పలికి దుశ్శాలువతో ఘనంగా స్వాగతించారు. ఈసమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజావేదిక మొదలైన కూల్చడంతో పాటు భూ ఆక్రమణలు, దౌర్జన్యాలు, అక్రమ కేసులు నమోదుచేసి చోద్యం చూడడం తప్ప, ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో మంత్రులు ఎంపీలు, ఎమ్మెల్యేలు చేసిందేమీ లేదన్నారు. అక్రమంగా సంపాదించిన డబ్బుతో ఓట్లు కొనాలని ప్రయత్నిస్తున్నారని వాళ్లను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఓటు అనేది మన ప్రాథమిక హక్కు స్వచ్ఛమైన పరిపాలన రాష్ట్ర అభివద్ది యువతకు ఉద్యోగ అవకాశాల కోసం అందుకు ప్రతి ఒక్కరు తమ కుటుంబ సభ్యులతో కలిసి వచ్చే ఎన్నికల్లో తెదేపాని అఖండ మెజారిటీతో గెలిపిస్తారని ఆశిస్తున్నాను.



## రాచమల్లుకు టికెట్ కేటాయిస్తే పార్టీకి నష్టం

### వైసిపి అసమ్మతి నాయకుల ప్రచారం

**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**

రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని వైసిపి అసమ్మతి నేతలు కొత్తపల్లి సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ బహిష్కృత నేత, 5వ వార్డు కౌన్సిలర్ మురళీధర్‌రెడ్డి, 13వ వార్డు కౌన్సిలర్ ఇర్ఫాన్ బాష, రాజుపాళెం మాజీ జడ్పీటీసీ భాస్కర్ వివేకానంద కాలనీలో అట్టహాసంగా ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సంధర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలతో ప్రతి కుటుం బానికి మేలు జరిగిందని ప్రజలకు వివరించారు. ఎన్నికలలో వైసీపీకే ఓటు వేసి తిరిగి ముఖ్యమంత్రిగా వైయస్ జగన్‌మోహన్ రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సంధర్భంగా కొత్తపల్లె సర్పంచ్ శివచంద్రారెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డికి మూడవ సారి టికెట్ కేటాయిస్తే పార్టీకి నష్టం జరిగే అవకాశం ఉందని, కావున మంచి వారిని గుర్తించి ప్రొద్దుటూరుకు టికెట్ కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానని తనకు టికెట్ కేటాయిస్తే నియోజకవర్గంలో 40వేల మెజారిటీతో గెలుపొంది సీఎం జగన్‌కు కానుకగా అందిస్తామని తెలిపారు. ఎందుకంటే స్థానిక ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డిపై అవినీతి ఆరోపణలు ఉన్నాయని అందువల్ల పార్టీకి నష్టం జరిగే అవకాశం ఉందని తెలిపారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంపై సీఎం జగన్‌మోహన్ రెడ్డికి అవగాహణ ఉందని మంచి వారికి టికెట్ కేటాయిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దుగ్గిరెడ్డి రఘునాథరెడ్డి, వివేకానంద నగర్ ఇన్చార్జీ సుమంత్, పెద్దఎత్తున వైసిపి నాయకులు, కార్యకర్తలు, వివేకానంద నగర్ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



## శేష వాహనంపై ఊరేగిన శ్రీనివాసుడు

**తంబళ్లపల్లె, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**



తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లిలో వెలసిన శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్స వాల్లో భాగంగా ఆదివారం కలియుగ దైవం శ్రీనివాసుడు మాఢవీధుల్లో శేష వాహనంపై ఊరేగాడు. ఉదయం టీటీడీ వేద పండితులు కృష్ణ ప్రసాద్ భట్టార్, ఆలయ అర్చకులు రమేష్‌బాబులు శ్రీదేవి, భూదేవి, శ్రీవారిని మేల్కొల్పి మంగళ వాయిద్యాలు, గోవింద నామస్మరణల మధ్య ఆగమ శాస్త్రం ప్రకారం మంత్రోచ్చారణలతో ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు దూప దీప నైవేద్యాలు సమర్పించారు. అనంతరం స్వామి వారిని సతీసమేతంగా శేష వాహనం అశేష వాహిని మధ్య ఊరేగింపు నిర్వహించారు. ఊరేగింపులో భక్తులు పలు సాంస్కృతిక కార్య క్రమాలు, కోలాటాలు, భజనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా టీటీడీ ఏఈఓ గోపి నాథ్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ దుశాంత్‌కుమార్, స్వామి వారి కార్యక్రమాల నిర్వహణ భక్తుల సౌకర్యాల ఏర్పాట్లపై దృష్టి సారించారు.

## ఎంఈవోపై వెంటనే చర్యలు తీసుకోవాలి

**కడప ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**



ప్రొద్దుటూరు పట్టణంలోని పురపాలక ఉపాధ్యాయులను సర్దుబాటు పేరుతో మండల విద్యాశాఖాధి కారి–1 సావిత్రమ్మ చేతివాటాన్ని ప్రదర్శిస్తుందని ఆర్ఎస్‌వైఎఫ్ జిల్లా కార్యదర్శి ఒరుగంటి నాగేంద్ర బాబు ఆరోపణ చేశారు. జిల్లా విద్యాశాఖాధికారి ఇచ్చిన ఆదేశాలను కూడా బేఖాతరు చేస్తూ తన ఇష్టారాజ్యంగా ఉపాధ్యాయులను ఒక చోటనుంచి మరొక చోటికి మారుస్తుందని పురపాలక ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని పాఠశాలలు తెరిచినప్పటి నుంచి ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తున్నప్పటికి పట్టించుకోకుండా ఉండి 2వ విద్యాశాఖాధికారి వచ్చిన తరువాత వారికి కౌన్సెలింగ్ నిర్వహించి పని సర్దుబాటు చేయడం జరిగింది. అనేక అవకతవకలకు పాల్పడుతున్న ఎంఈవోపై తక్షణమే జిల్లా విద్యాశాఖాధికారి డీఈవో అనురాధ ప్రొద్దుటూరు ఎంఈవో సావిత్రమ్మపైన విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్‌వైఎఫ్ నగరనాయకులు తరుణ్, విష్ణు, సందీప్ పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీవాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవం

**చిట్వేలి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**



వాసవి కన్యకా పరమేశ్వరి భౌతిక దేహాన్ని వదిలి భగవంతునిలో ఐక్యమైన ఆత్మార్పణ దినోత్సవంను చిట్వేలి అమ్మవారిశాలలో ఆర్యవైశ్యులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు రకాల ఎండు పండ్లతో అమ్మవారి రూపాన్ని ఆలయ అర్చకులు, యువకులు రూపొందించారు. అగ్ని హోమం, పూజా క్రతువులు నిర్వహించారు. తమ పవిత్ర దైవంగా భావించే వాసవీ మాత ఆదిపరాశక్తి దూవి అవతారమని స్త్రీలను రక్షించే ధర్మాన్ని కాపాడేందుకై మానవ రూపేన జన్మించారన్నారు. కన్యకగా గోదావరి నది ఒడ్డున బ్రహ్మ కుండ పవిత్ర స్థలంలో అగ్నిలోకి దూకి ఆత్మార్పణ చేసుకున్నదని ఆలయ పెద్దలు తెలిపారు. కామిశెట్టి సుబ్రమణ్యం కోట, సుధాకర్, సదానందం, టీవీ సుబ్రహ్మణ్యం, కామిశెట్టి సుమన్, మహిళలు పెద్దఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మల్లయ్యకొండ గోవులకు షెడ్డు వితరణ

**తంబళ్లపల్లె, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**



తంబళ్లపల్లెకు సమీపంలోని మలన్లయ్యకొండలో వెలసిన శ్రీ మల్లికార్జున స్వామికి చెందిన గోవులకు నిలువ నీడ లేక ఇబ్బంది పడేవి. ఈ సమస్యపై ములకలచెరువు మండలం దేవలచెరువుకు చెందిన చిన్నపరెడ్డి, లక్ష్మీదేవమ్మ కుమారుడు మల్లికార్జునరెడ్డి(ఎన్నారై)సుజాత దంపతులు సుమారు రూ.4లక్షలతో గోవు లకు షెడ్డు నిర్మించి వితరణ చేశారు. ఆదివారం షెడ్డును ఆలయ కమిటీ ఛైర్మన్ కె.ఆర్.మల్‌రెడ్డి ప్రారంభించి గోవుల ఆశ్రయం కోసం షెడ్డు నిర్మించిన దాతల ఔదార్యాన్ని ప్రశంసిస్తూ ఆ మహాశివుని ఆశీస్సులు పొందడం పూర్వజన్మ సుకృతంగా చెప్పారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఈశ్వరప్ప, మల్లికార్జున పూజలు నిర్వహించి దాతలను ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దాతల కుటుంబ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి ప్రచారంలో మల్లయ్య దారులు



**తంబళ్లపల్లె, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**

తంబళ్లపల్లె మండల సమీపంలోని మల్లయ్యకొండ మహాశివుని సన్నిధిలో మార్చి 8వ తేదీ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతాయి. ఈ పర్వ దినాన్ని జయప్రదం చేయాలని మల్లయ్య దారులు తమ వేషధారణ లతో గ్రామ గ్రామాన ప్రచారం చేయడం ఆనవాయితీ ఇందులో భాగంగా మల్లయ్య దారులు నెల రోజులుగా తంబళ్లపల్లె నియోజకవర్గంతో పాటు సమీప జిల్లా సరిహద్దుల్లోని గ్రామాల్లో తమ విన్యాసాలతో విస్తృతంగా ప్రచారం నిర్వమిస్తున్నారు. వీరి ప్రచారానికి స్థానిక గ్రామస్థులు ముగ్ధులై వారికి సాదన స్వాగతం పలికి ఆదరించి తమకు తోచిన సహాయం అందజేస్తారు. మహాశివరాత్రి పర్వ దినం రోజున మల్లయ్యకొండ మహాశివునికి ఊరేగింపులో మల్లయ్యదారులే ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తారు.

## వైభవంగా అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం

**దువ్వూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన దువ్వూరులోని శ్రీకన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆదివారం శ్రీవాసవీ మాత అమ్మవారి ఆత్మార్పణ దినోత్స వాన్ని దువ్వూరు ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్య వైశ్య మహిళలతో సాయంత్రం కుంకుమార్చన పూజలు చేశారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు లింగం పట్టాభి రామయ్య, స్వామి, ఆరవేటి రవి పాల్గొన్నారు.

## ముగిసిన లూర్దుమాత తిరునాళ్ల మహోత్సవాలు

**– డిప్యూటీ సీఎం అంజాద్‌బాషాకు సన్మానం**

**కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**



ఈనెల 2వ తేదీ నుంచి నవ దిన పూజా ప్రార్థనలతో ప్రారంభమైన లూర్థుమాత తిరునాళ్ల మహోత్సవాలు ఆదివారం వైభవంగా ముగిశాయి. రోజూ నవదిన జపమాలతో పాటు రాత్రి పూజలు నిర్వహించారు. ఆదివారం ఉదయం 10 గంటలకు కప అపోస్తలిక పాలనాధికారి బిషప్ రెవ డా.గాలిబాలి ప్రధాన ప్రసంగం చేశారు. తల్లి లూర్దు మాతను భక్తిశ్రద్ధలతో వేడుకుంటే కోరిన కోర్కెలు తరుస్తుందని చెప్పారు. ప్రభువైన ఏసుక్రీస్తుకు భక్తులకు మధ్య తల్లి మరియ తన దీవెనలు ఇస్తుందని హితవు పలికారు. లూర్దుమాత దీవెనలు అందరికీ మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక విచారణ గురువు బిరుసు రాజా, సహాయ గురువు అరుణ్‌కుమార్, ఆరోగ్యమాత పుణ్యక్షేత్రం డైరెక్టర్ ఫాదర్ ఎండీ ప్రసాదరావు, ఎంపీఎస్ఎస్ఎస్ డైరెక్టర్ ఫాదర్ బాలరాజు, ఫాదర్ సంబటూరు సురేష్, ఫాదర్ పీటర్ ప్రభాకర్, స్థానిక డివిజన్ ఇన్‌ఛార్జి బాల స్వామిరెడ్డి పాల్గొన్నారు.

## ముగిసిన పార్వేట ఉత్సవం

**– భక్తులతో కిటకిటలాడిన శ్రీశ్రీ అనంతపురం గంగమ్మదేవత ఆలయం**





**లక్కిరెడ్డిపల్లె, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**

శ్రీశ్రీ అనంతపురం గంగమ్మ దేవత ఆలయంలో నిర్వహించిన పార్వేట ఉత్సవం ఘనంగా ముగిసింది. పార్వేట అమావాస్య మొదలుతో ఆలయ అర్చకత్వంను ఆదిమూలం వంశీయులు నుంచి చెట్లు నారాయణ శియులకు అప్పగించినట్లు ఆలయ ప్రత్యేక అధికారి రవీంద్రరాజు పేర్కొన్నారు. పార్వేట ఉత్సవం సందర్భంగా ఆటో చెట్లు వంశీయులతో పాటు ఆదిమూలం వంశీయులు కూడా గంగమ్మ దేవతకు బోనాలు సమర్పించి భక్తులకు అన్న ప్రసాదాలను అందజేశారు. ఉన్న భక్తులు కూడా అమ్మవారికి బోనాలు సమర్పించి తలనీలాలు అర్పించుకున్నారు. క్యూలైన్ల ద్వారా అమ్మవారి దర్శనాన్ని భక్తులకు కల్పించి అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. వేలాది మంది భకక్తులు పార్వేట ఉత్సవానికి తరలి రావడంతో ఆలయ ప్రాంగణమంతా భక్తులతో జాతర సందడి నెలకొంది. గంగమ్మ దేవత ఆలయానికి సంబంధించిన 15.98 ఎకరాలు కలెక్టరు, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి సహకారంతో అమ్మవారి పేరిట ఆన్‌లైన్‌లో నమోదు చేయడానికి రికార్డులు కూడా సిద్ధంగా చేశామని ప్రత్యేక అధికారి రవీంద్ర రాజు, మండల ఉపాధ్యక్షులు సమరసింహారెడ్డి, ఛైర్మన్ నరసింహారెడ్డిలు తెలిపారు. పార్వేట ఉత్సవం సందర్భంగా అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరిస్తే అమ్మ వారి అనుగ్రహంతో పాటు మంచి జరుగుతున్న నమ్మకంతో చుట్టుపక్కల ప్రాంతాల భక్తులు ప్రజలే కాకుండా ఇతర జిల్లాల నుంచి కూడా వేలాదిగా భక్తులు ఆలయానికి తరలివచ్చి అమ్మవారి ప్రసాదం కోసం ఎగబడ్డారు. లక్కిరెడ్డిపల్లె ఎస్సై ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేసి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ప్రశాంతంగా జరిపించాలి

**– అఖిలపక్ష నేతలు**




**కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**

రానున్న 2024 సార్వత్రిక ఎన్నికలు కడప జిల్లాలో ప్రశాంతంగా జరిపించి ఎలాంటి అవకతవకలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకొని అసాంఘిక శక్తులను అరికట్టే ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. గ్రేటర్ రాయలసీమ అభివృద్ధి వేదిక జిల్లా కన్వీనర్ బందెల ఓబయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన చర్చా వేదికలో బీసీ సంఘం నాయకులు అవ్వారు మల్లికార్జున జనతాదళ్(ఎస్)ప్రతాపరెడ్డి, గ్రేటర్ రాయలసీమ అభివృద్ధి వేదిక రాష్ట్ర కన్వీనర్ కారు ఆంజనేయులు, కోకన్వీనర్ రమణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు విష్ణుప్రీతంరెడ్డి, మహాజన రాజ్యం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు సంగటి మనోహర్, ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ రమణ, ఆమ్ ఆద్మీపార్టీ శ్రీనివాసులు, హేతువాద సంఘం కన్వీనర్ సీఆర్‌వీ ప్రముఖ న్యాయవాది అమీన్ పీరా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండి జకరయ్య, మహిళా సంఘం నాయకురాలు శ్యామల, లక్ష్మీ రైతు సేవా సమితి అధ్యక్షులు శివారెడ్డి, కేబుల్ పరేటర్ల సమితి అధ్యక్షులు శివారెడ్డి, కేబుల్ ఆపరేటర్ల నాయకుడు వేణుగోపాల్‌రెడ్డి, దళిత ఐక్యవేదిక రాష్ట్ర నాయకుడు రెడ్డన్నలు మాట్లాడుతూ పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు కీలకమైనవి. అయినప్పటికీ గెలుపు ఓటములు సహజమని, పోటీ చేసే అభ్యర్థులు సామరస్యంతో ఎన్నికల్లో పాల్గొనాలని అధికారులు ప్రశాంత వాతారణంలో న్నికలు నిర్వహించాలని తెలిపారు. డిప్యూటీ సీఎం తమ్ముడు మాట్లాడిన తీరు సభ్యసమాజం తలదించుకునేలా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజంగా ప్రజాధరణ ఉంటే అత్యధిక మెజార్టీతో మళ్లి గెలిచి నిరూపించుకోవాలని తెలిపారు. మీరు చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు తెలిపి ప్రజల మన్ననలు పొందాలే తప్ప ఎన్నికల పోటీలో నిలబడే వారిని భయభ్రాంతులకు గురి చేయడం సరైన పద్ధతి కాదన్నారు. దీనిపైన వెంటనే సుమోటో కేసు నమోదు చేసి డిప్యూటీ సీఎం తమ్ముడిని అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరు, ఎస్పీలను కలుస్తున్నట్లు తెలిపారు.

## బోయినపల్లెలో రామాలయానికి ఎమ్మెల్యే మేడా భూమి పూజ



**రాజంపేట అర్బన్ ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**

రాజంపేట మండలం కే బోయినపల్లి గ్రామం శ్రీరాంనగర్ కాలనీ నందు నూతనంగా నిర్మించు శ్రీ కోదండ సీతారామాలయ భూమి పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరై టెంకాయ కొట్టి భూమి పూజ కార్యక్రమాన్ని ప్రారంభించిన రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి . అనం తరం ఆయనకు గ్రామస్తులు శాలువాలతో శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సర్పంచి ప్రతినిధి రాజా, మాస్తవరం ఉమా మహేశ్వర్ రెడ్డి, మందరం గంగిరెడ్డి , పాలగిరి మల్లికార్జున్ రెడ్డి, సత్యాల రామకృష్ణ, సచివాలయ కన్వీనర్ మల్లికార్జున, జానకి రామయ్య, ఉప సర్పంచ్ సాంబయ్య, వీరయ్య, మాడా కృష్ణయ్య, సుబ్బరాయుడు, శివయ్య, వెంకటాద్రి, రామరాజు, జీవన్ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కొత్తపల్లె పంచాయతీలో సూరి చేరికతో వైసిపి మరింత బలోపేతం

**ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి**



**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**

ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లి పంచాయతీలో సూరి చేరికతో వైసీపీ మరింత బలోపేతం అయిందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని టీచర్స్ కాలనీలో వేంపల్లె సురేంద్రనాథ్ రెడ్డి ఆయన అనుచరులు దాదాపు 300కుటుంబాలతో వైసీపీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి సాదారంగా ఆహ్వానించారు. ముందుగా సురేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ జగన్ పాలన పేద, బడుగు, బలహీనవర్గాలకు ప్రయోజనకరంగా ఉందన్నారు. ఇచ్చిన హామీలు పూర్తిగా అమలు చేసిన ఘనత జగన్‌కే దక్కిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జగన్ సంక్షేమ పాలనతో పాటు ప్రొద్దుటూరులో ఆయన బాటలోనే ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి అభివృద్ధి, ప్రజాసేవ, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కొనిఆడారు. రాష్ట్ర వ్యాప్తంగా జగన్‌ను, ప్రొద్దుటూరులో రాచమల్లు శివప్రసాద్‌రెడ్డిని మూడోసారి గెలిపించుకోవాలని పిలుపు నిచ్చారు. అనంతరం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ జగన్ పాలన పట్ల, వైసీపీ హయాంలో పేదలకు అండగా నిలిచిన తీరు, నియోజికవర్గ వ్యాప్తంగ తాను చేసిన అభివృద్ధి పట్ల ఆకర్శితులైన వేంపల్లె సురేంద్రనాధరెడ్డి పార్టీలో చేరడం శుభపరిణామం అన్నారు. కొత్తపల్లె పంచాయతీలో సూరి స్థానిక సమస్యల పరిష్కారానికి పోరాడుతూ, ప్రజలతో మమేకమైన వ్యక్తి అని, మాజీ ఎమ్మెల్యే దివంగత ఎం.వి రమణారెడ్డికి స్వయాణ బావమరిది అయిన ఆయన చేరికతో వైసిపి బలం కొత్తపల్లె పంచాయతీలో రెట్టింపు అయిందన్నారు. ఆయన చేరికకు ప్రధాన భూమిక పోషించిన వైసిపి సీనియర్ నాయకులు కొవ్వూరు రమేష్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. టిడిపి వారు తమ వైసిపి నాయకులను, కౌన్సిలర్లను డబ్బు ఆశ చూపి పార్టీలోకి ఆహ్వానిస్తే, వైసిపి మాత్రం స్వచ్ఛందంగా చేరికలు జరగడం వైసిపి పాలనా దక్షతకు నిదర్శనం అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ శేఖర్‌యాదవ్, మున్సిపల్ వైస్‌చైర్మెన్ పాతకోట బంగారుమునిరెడ్డి, శివాలయం పాలకమండలీ చైర్మెన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి, వైసీపీ నాయకులు కొవ్వూరు రమేష్‌రెడ్డి, కల్లూరు నాగేంద్రరెడ్డి, కౌన్సిలర్లు గరిశపాటి లక్ష్మిదేవి, వరికూటి ఓబుల్‌రెడ్డి పాల్గొన్నారు.

## బాబావలి ఆధ్వర్యంలో వైసీపీలో చేరిన అమృతనగర్ యువత



**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**

ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని అమృతనగర్ యువత బాబావలి ఆధ్వర్యంలో వేంపల్లి సూర్యనారాయణ రెడ్డితో పాటు యువత ఆదివారం వైయస్ఆర్ కాంగ్రేస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సంధర్భంగా అమృతనగర్ నుండి ర్యాలీగా తరలి వెల్లి వేంపల్లి సూర్యనారాయణ రెడ్డి నివాసం దగ్గర ఏర్పాటుచేసిన బహిరంగ సభలో సూర్యనారాయణ రెడ్డి అనుచరులు బాబావలితో 300మంది అమృతనగర్ యువత స్థానిక ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరారు. ఈ సంధర్భంగా బాబావలి మాట్లాడుతూ నిత్యం మా సమస్యలను పరిష్కరిస్తూ అండగా నిలిచిన వేంపల్లి సూర్యనారాయణరెడ్డితో పాటు వైసీపీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. ఇప్పటి నుండి అమృతనగర్‌లో వైయస్సార్ కాంగ్రేస్ పార్టీ అభివృద్ధికి కృషి చేసి రాబోయే ఎన్నికలలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డిని గెలిపించుకునేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో వార్డు మెంబర్ చికెన్‌బాష, గోరె ఇషాక్, నూర్‌బాష, సద్దాం, బాబాఫకృద్దీన్, అంజుమన్ అజిత్, ఫయాజ్, తలారి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం అందక వికలాంగుడి వేదన

**చిట్వేలి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**



అతనొక వికలాంగుడు. ప్రతి నెలా ప్రభుత్వం అందించే బియ్యంతో పూట గడవాలి. కాగా చేతికి వేళ్లు లేకపోవడం తనకు శాపంగా మారింది. సంవత్సరమంతా రెండు, మూడు సార్లు మినహా మిగిలిన అన్నిసార్లు తనకు రేషన్ బియ్యం అందడం లేదని సి.కందుల వారిపల్లి పంచాయతీ, రంపావారి పల్లికి చెందిన మోచర్ల సుబ్బరాయుడు ఆదివారం ఆవేదన వ్యక్తం చేశారు. చేతి వేళ్లు లేనప్పుడు మినహాయింపుగా ఐరీస్ విధానం లేక సంబంధిత క్లస్టర్‌లోని వాలంటరీ వేలి ముద్ర ద్వారా రేషన్ పంపిణీ చేయడానికి అవకాశం ఉన్నా పలుమార్లు స్థానిక అధికారులు దృష్టికి సమస్యను తీసుకెళ్లినా సానుకూలంగా స్పందించక పోవడం బాధా కరం. ఇదే పద్ధతి కొనసాగితే రేషన్‌కార్డు ఇనాక్టివ్‌లోకి వెళ్లి ప్రతి నెలా అం దుకునే వికలాంగుల పింఛనుకు కూడా ఇబ్బందికి గురయ్యే అవకాశాలు ఉన్నందున జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యామ్నాయం చూపి రేషన్ ఇప్పించి తనకు న్యాయం చేయాలని సుబ్బరాయుడు అధికారులను వేడుకుంటున్నాడు.

## వైయస్ షర్మిలను కలిసిన శ్రీనాథ్

**రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**



రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలాను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాజంపేటకు చెందిన ఎ. శ్రీనాథ్ ఆదివారం కలిశారు. చిత్తూరు పర్యటనలో వున్న షర్మిలాను కలిసి పిసీసీ చీఫ్‌గా ఎంపిక అయినందుకు మర్యాద పూర్వకంగా కలిశారు. పార్టీని క్షేత్రస్థాయిలో అభివృద్ధి చేసేందుకు ప్రజల్లోకి వెళ్లాలని శ్రీనాధును ఆదేశించారు.

## శ్రీశైలం దేవస్థానం డైరెక్టర్‌గా రామ్మోహన్‌నాయుడు

**రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**



రాజంపేట మండలం మిట్ట మీద పల్లెకు వైసిపి నేత బొల్లినేని రామ్మోహన్ నాయుడును శ్రీశైలం దేవస్థానం బోర్డు డైరెక్టర్గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రామ్మోహన్ నాయుడు ఆదివారం శ్రీశైలం వెళ్లి డైరెక్టర్ గ భాద్యతలు స్వీకరించారు. డైరెక్టర్‌గా నియమించి నందుకు సీఎం జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## 18న నెలనెలా సీమ సాహిత్యం

**వైవీయూ ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**

యోగివేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం నిర్వహిస్తున్న 'నెలనెలా సీమ సాహిత్యం' కార్యక్రమంలో భాగంగా 129వ సదస్సును ఈ నెల 18.02.2024 ఆదివారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య టి. రామ ప్రసాద రెడ్డి పేర్కొన్నారు. ఈ 129వ సదస్సులో 'డా? వేంపల్లె షరీఫ్ జీవితం - సాహిత్యం' అనే అంశంపై కడప ప్రభుత్వ పురుషుల కళాశాల తెలుగు ఉపన్యాసకులు డా. పొదిలి నాగరాజు ప్రసంగిస్తారన్నారు.

## కార్యదీక్షాపరులు డాక్టర్ నాగుల అంకన్న



**వైవీయూ ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**

కార్య దక్షత కలిగిన నాగుల అంకన్న ఆదర్శనీయమైన పాలనను అందించి రాయలసీమ విశ్వవిద్యా లయాభివృద్ధికి కృషి చేస్తారని వైయ స్సార్ జిల్లా రచయితల సంఘం జిల్లా అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున్రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశా రు. కర్నూలు జిల్లాలోని రాయలసీమ విశ్వవిద్యాలయానికి నూతన రిజిస్ట్రార్‌గా నియమితులైన యోగి వేమన విశ్వవిద్యాలయం ఆంగ్ల శాఖ సహ ఆచార్యులు డాక్టర్ నాగుల అంకన్నను వైయస్సార్ జిల్లా రచయితల సంఘం ఘనంగా సత్క రించింది. పాత బస్టాండ్ సమీపంలోని జిల్లా కార్యాలయంలో డా.అంకన్నకు సన్మాన కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఆచార్య మూల మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ సహ ఆచార్యులుగా వైవియులో ప్రవేశించి అసోసియేట్ ప్రొఫెసర్‌గా ఎదిగిన డాక్టర్ అంకన్న విశ్వ విద్యాలయంలో వసతి గృహ సంక్షేమ అధికారిగా, కాంపిటీటివ్ సెల్ డైరెక్టర్గా, డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ సభ్యులుగా, ఎగ్జామినేషన్ బ్రాంచ్ అసిస్టెంట్ చీఫ్ సూపరింటెండెంట్ గా, ఈక్వల్ ఆపర్చునిటీ సెల్, పర్చేసింగ్ కమిటీ సభ్యులుగా విధులను నిర్వర్తించి విజయవంతంగా పూర్తి చేశారు. వైయస్సార్ రచయితల సంఘం గౌరవాధ్యక్షులు గానుగపెంట హనుమం తరావు మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో మంచి అకడమీషియన్, సౌమ్యుడుగా డా. అంకన్న అందరి మన్ననలు అందుకున్నారని తెలిపారు. వైవియు జర్నలిజం శాఖ అధ్యాపకులు డాక్టర్ తుమ్మలూరు సురేష్ మాట్లాడుతూ డాక్టర్ అంకన్న అమెరికా మాజీ ప్రెసిడెంట్ అబ్రహం లింకన్ పైన పరిశోధన చేశారని అందువల్లే ఆ భావాలు ఆయనలో కనిపిస్తాయన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ చింతకుంట శివారెడ్డి మాట్లాడుతూ సన్మాన గ్రహీతలో కలుపుగోలుతనం, శాంతియుత మనస్త త్వం కనిపిస్తాయన్నారు. జిల్లా కార్యదర్శి డాక్టర్ భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి మాట్లాడుతూ అకడమీషియన్ గా రాణించిన ఆయన విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి దిశగా తీసుకువెళతారన్నారు. డా.వెల్లాల వెంకటేశ్వరాచారి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల అధ్యాపకురాలు డాక్టర్ పెద్దిరెడ్డి నీలవేణి, వైయస్సార్ జిల్లా రచయితల సంఘం కోశాధికారి డా.కొప్పోలి రెడ్డి శేఖర్ రెడ్డి, ప్రతినిధులు డాక్టర్ పొదిలి నాగరాజు, డాక్టర్ జి వి సాయిప్రసాద్, డాక్టర్ అనుగూరి చంద్రశేఖర్ రెడ్డి, డా. కొండూరు స్వతంత్ర బాబు, సంగీతవిద్వాంసులు సుధాకర్, సుబ్బరాయుడు పాల్గొన్నారు

## టీవీఎస్ మోటారు సైకిల్లు రికవరీ

**దువ్వూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన దువ్వూరులో సుమారు చోరీ అయిన 18 టీవీఎస్ మోటారు సైకిళ్లను పోలీసులు రికవరీ చేసినట్లు తెలుస్తోంది. ప్రొద్దుటూరులోని వివిధ ప్రాంతాల్లో దువ్వూరుకు చెందిన ఇద్దరు వ్యక్తులు టీవీఎస్ సైకిళ్లను చోరీ చేస్తున్నారని ఇటీవల సమాచారం. అందులో భాగంగా ప్రొద్దుటూరులో చోరీ అవుతున్న బైకులు ఎవరు దొంగిలిస్తున్నారో నిఘా ఉంచారు. దువ్వూరుకు చెందిన ఇద్దరు వ్యక్తులు చోరీ చేసి మండలంలోని పలువురికి విక్రయించారు. అందులో భాగంగా శని, ఆదివారాల్లో ప్రొద్దుటూరు పోలీసులు దువ్వూరులో 10 బైకులు రికవరీ చేశారు. త్వరలో వీటి వివరాలు ప్రొద్దుటూరులో తెలిపేందుకు సిద్ధమవుతున్నారు. మొత్తం మీద సుమారు 24 బైకులు ప్రొద్దుటూరులో చోరీకి గురైనట్లు అవన్నీ వీరిరువురే చోరీ చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వారి వద్ద నుంచి కొన్ని బైకులు తీసుకెళ్లడంతో కొన్నవారు లబోదిబోమంటున్నారు. ఏది ఏమైనా దువ్వూరు వాసులు చోరీ చేయడంతో ఇక ముందు దువ్వూరులోని తమ మోటారు సైకిళ్లను జాగ్రత్తగా చూసుకోవాల్సి ఉంది.

## ఆకలి తీర్చిన పార్టీని ఆదరించండి

**– కడప నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి రెడ్డప్పగారి మాధవి**

**కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**



స్వర్గీయ సీఎం ఎన్టీఆర్ కిలో రూ.2 బియ్యం పథకం తీసుకొచ్చి పేదల ఆకలి తీర్చాలని చంద్రబాబు అన్న క్యాంటీన్ తెచ్చి పేదల కడుపు నింపారని ఆకలి తీర్చిన టీడీపీని ఆదరించాలని కడప నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి రెడ్డప్పగారి మాధవి కోరారు. ఆమె సమక్షంలో ఆదివారం యువత, మహిళలు పార్టీలో భారీగా చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ తెదేపా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే ఆవిర్భవించిందన్నారు. ప్రతి ఒక్కరి ఆకలి తీర్చిన తెదేపాను వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు రాజు, వెంకట సుబ్బారెడ్డి, వేణు గోపాల్‌రెడ్డి, రవిశంకర్‌రెడ్డి, రాజా, గంగిరెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**పబ్లిక్ నోటీసు**

**రీజినల్ డైరెక్టర్, సౌత్‌ఈస్ట్ రీజియన్, హైదరాబాద్ వారి సమక్షంలో**

కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 13(4) మరియు కంపెనీల(ఇన్ కార్పోరేషన్) రూల్స్, 2014లోని రూల్ 30(5)(a) విషయంలో

**మరియు**

కంపెనీల చట్టం, 2013 కింద రిజిస్టర్డ్ కాబడి ప్లాట్ నెం MIG-93, 2వ అంతస్తు, APHB కాలనీ, విశ్వేశ్వరయ్య సర్కిల్, కడప, ఆంధ్రప్రదేశ్–516001 చిరునామా వద్ద దాని రిజిస్టర్డ్ కార్యాలయాన్ని కలిగియున్నా కంపెనీ **కపిల్ చిట్ ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్** (గతంలో కడప చిట్ ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్) (CIN: U65929AP2019PTC113307) విషయంలో .... **పిటీషనర్**

కడప, "ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం" నుండి హైదరాబాద్ "తెలంగాణ రాష్ట్రం" నకు రిజిస్టర్డ్ కార్యాలయాన్ని మార్పు చేయడానికి వీలు కల్పిస్తూ 30.01.2024న నిర్వహించబడిన ఎక్స్‌ట్రాడినరీ జనరల్ మీటింగ్‌లో ఆమోదించిన ప్రత్యేక తీర్మానం కంపెనీ యొక్క మెమొరాండం ఆఫ్ అసోసియేషన్ యొక్క క్లాజ్ II యొక్క మార్పు నిర్ధారణ కోరుతూ కంపెనీ చట్టం, 2013లోని సెక్షన్ 13 కింద కేంద్ర ప్రభుత్వం (రీజినల్ డైరెక్టర్, సౌత్ ఈస్ట్ రిజియన్ హైదరాబాద్) నకు దరఖాస్తును దాఖలు చెయ్యడానికి కంపెనీ ప్రతిపాదిస్తుందని సామాన్య ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియపర్చడమైనది.

కంపెనీ యొక్క రిజిస్టర్డ్ కార్యాలయ ప్రతిపాదిత మార్పు ద్వారా ప్రభావితులయ్యే ఏ వ్యక్తి అయినా MCA-21 పోర్టల్‌లో (www.mac.gov.in) పెట్టుబడిదారుల ఫిర్యాదు ఫారంను దాఖలు చేయడం ద్వారా లేదా అతని/ఆమె ఆసక్తి లేదా వ్యతిరేకత స్వభావాన్ని తెలిపే అఫిడవిట్ ద్వారా అతని/ఆమె అభ్యంతరాలను రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా 3వ అంతస్తు, కార్పోరేట్ భవన్, బండ్లగూడ, నాగోల్, తట్టిఅన్నారం గ్రామం, హయత్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్–500068, తెలంగాణ చిరునామా వద్ద దాని రిజిస్టర్ కార్యాలయం చిరునామా "ప్లాట్ నెం MIG-93, 2వ అంతస్తు, APHB కాలనీ, విశ్వేశ్వరయ్య సర్కిల్, కడప, ఆంధ్రప్రదేశ్–516001, దరఖాస్తుదారు కంపెనీ కాపీతోపాటూ, ఈ నోటీసును ప్రచురించిన 14 రోజులలోగా తెలియపరచవచ్చును.

**కపిల్‌చిట్ ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున**
**సం/-**
**రామకృష్ణ ఎఱ్ఱగాని**
**డైరెక్టర్ (DIN: 08087824)**

**తేది: 12.02.2024**
**స్థలం: కడప**

## పట్టణ బిజెపి అధ్యక్షుడుగా బర్నేపల్లి రవికుమార్

మదనపల్లె, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :



భారతీయ జనతాపార్టీ మదనపల్లె పట్టణ అధ్యక్షుడుగా బర్నేపల్లి రవికుమార్‌ను నియమిస్తూ రాజంపేట బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా బర్నేపల్లె రవికుమామార్ మాట్లాడుతూ బిజెపి పార్టీ తన మీ నమ్మకంతో ఈ పదవి నియామకం చేయడంపట్ల సంతోషం వ్యక్తం చేశారు. బిజెపి బలోపేతం కోసం కృషి చేస్తానని తెలిపారు. మదనపల్లెలో బిజెపి జెండా ఎగురవేస్తామని తెలిపారు. రాష్ట్రంలో టిడిపి, వైసిపి ప్రత్యామ్నాయం బిజెపియేనని తెలిపారు. మోడీ, అమీత్‌షా నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకెలుతోందన్నారు. ఈ నియామకానికి సహకరించిన పార్టీ జిల్లా కార్యదర్శులు ఆకుల క్రిష్ణమూర్తి, ఎల్లంపల్లి ప్రశాంత్, పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## హార్సిలీహిల్స్‌లో భూ కేటాయింపు చట్టవ్యతిరేకం

టిడిపి పార్లమెంటరీ నేత ఆర్‌జె.వెంకటేష్




మదనపల్లె, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :

యాత్ర-2 సినిమా తీసిన దర్శక, నిర్మాతకు హార్సీలీహిల్స్‌లో భూ కేటాయింపుపై ఇదేమి క్విడ్‌కోప్రో అని ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని రాజంపేట తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ నేత ఆర్‌జె.వెంకటేష్ ప్రశ్నించారు. ఆదివారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి తండ్రిబాటలో నడుస్తూ క్విడ్‌కోప్రోకు తెరలేపారని విమర్శించారు. యాత్ర సినిమా దర్శకునికి లబ్ది చేకూర్చేవిదంగా హార్సీలీహిల్స్ లో రెండు ఎకరాల భూమిని కేటాయించడం కేవలం క్విడ్‌కోప్రో అని ఆరోపించారు. పేదలకు ఊటిగా పేరుపొందిన హార్సీలీహిల్స్‌లో ఎవరికి భూమి కేటాయింపు చేయరాదని ఆదేశాలు ఉన్నా ముఖ్యమంత్రి భూ సంతర్పణ చేయడం ఏంటని ప్రశ్నించారు. హార్సీలీహిల్స్‌లో గవర్నర్ వేసవి విడదిగా ఉందన్నారు. హార్సీలీహిల్స్ అభివృద్దిని విమర్శించి భూ సంతర్పణ చేయడం ఆయన తీవ్రంగా ఖండించారు. నేడు సోమవారం ప్రజాసంఘాలను కలుపుకొని సబ్‌కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామన్నారు.

## రైల్వే రాయితీ కోసం సీనియర్ సిటిజన్స్ నిరసన

మదనపల్లె, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :

రైల్వేలో రాయితీ ఇవ్వాలని ఆదివారం సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మునిగోపాలక్రిష్ణ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్స్ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వేలో సీనియర్ సిటిజన్స్ అందరికి రాయితీని తిరిగి పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. రైల్వే మంత్రికి ఆంధ్రా సీనియర్ సిటిజన్స్ తరపున వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు. రైల్వే రాయితీ సీనియర్ సిటిజన్స్ హక్కు అన్నారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి రైల్వేలో ప్రతి సీనియర్ సిటిజన్స్‌కు రాయితీ కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి కరుణాకర్, ట్రెజరర్ ఉస్మాన్‌సాహెబ్, ఉపాధ్యక్షులు శకుంతలమ్మ, జగన్‌మోహన్, ఆర్గనైజర్ క్రిష్ణమూర్తి తదితర సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు.

# ఆటోమొబైల్స్ వైపు అమ్మాయిల మొగ్గు



పోటీ ప్రపంచంలో ఎంతటి కష్టమైన సవాళ్లను స్వీకరించడానికైనా నేటి తరం అమ్మాయిలు వెనుకాడడం లేదు. తాము ఎంచుకునే కోర్సులే కాదు చేసే కొలువ్లలోనూ భిన్నత్వం ఉండేలా మొగ్గుచూపుతున్నారు. విద్యార్థినిలు తమకు సాఫ్ట్‌వేర్ ఉద్యోగం అయితేనే బాగుండును అని భావించడం లేదు. మంచి భవిష్యత్తు ఏ రంగంలో ఉందో అటువైపు దృష్టి సారిస్తున్నారు.

ట్రిపుల్ ఈ, మెకానికల్ ఇంజనీరింగ్ వైపు వెళ్లి ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో దూసుకెళ్తున్నారు. ఇదివరకు అమ్మాయిలు తక్కువగా ఉండే కోర్ కోర్సుల్లో చేరి అవకాశాలను అందిపుచ్చుకుంటున్నారు. ఆటోమొబైల్ రంగంలో పురుషులకే ఎక్కువ ప్రాధాన్యం అన్నది ఒకప్పటి మాట అంటున్నారు మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థినులు. మంచి ర్యాంకుతో ఐటీ కోర్సుల్లో సీట్లు వచ్చినా మెకానికల్ వైపు మళ్లుతున్నవారున్నారు. ఐటీ రంగంలో ఉద్యోగ అవకాశాలు కొంతవరకు తగ్గడం కూడా ఒక కారణం. మెకానికల్, సివిల్, కెమికల్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ కోర్సులలో దూసుకుపోతున్నారు. బజాజ్ ఆటో వీల్స్, బజాజ్ ఆటోస్ చకాస్ ప్లాంట్‌లో ఇంజిన్లు, బాడీ తయారీ విభాగాల్లో అమ్మాయిలు రాణిస్తున్నారు.

2012లో యమహా మోటార్స్ 200 మంది మహిళా మెకానికల్ ఇంజినీర్లకు అవకాశం ఇచ్చింది. ఫోర్డ్ మోటార్స్‌లోనూ అమ్మాయిలు అవకాశాలు అందిపుచ్చుకున్నారు. వ్యవసాయ, నిర్మాణ రంగాల్లో వినియోగించే వాహనాలను తయారు చేసే సంస్థలో 500 మంది మహిళా ఇంజినీర్లు ఉద్యోగాలు సాధించారు.



## ఏపీ టీచర్సు ఫెడరేషన్ సదస్సు విజయవంతం



పీలేరు, ఫిబ్రవరి 11 ప్రభాతవార్తః

ఏపీ టీచర్సు ఫెడరేషన్ చిత్తూరు, అన్నమయ్య, తిరుపతి జిల్లాల నాయకత్వ సదస్సు సంఘం రాష్ట్ర అదనపు కార్యదర్శి చెంగల్‌రాయ మందడి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో రాజకీయ పార్టీలు, విద్యారంగంపై ప్రభావం అనే అంశంపై ప్రధాన చర్చ జరిగింది. జీవో నెంబరు 117 వల్ల జరిగే భారీ నష్టం ఉపాధ్యాయులకు ప్రభుత్వం ఇచ్చన హామీలు మాటతప్పుడు విధానం, గత మెన్నడూ లేనివిధంగా చేసిన ఆర్థిక పరమైన నష్టాలు, సీపీఎస్ జీపీఎస్ రద్దు ఓపీఎస్ పునరుద్దరణ సంఘాలపైనా ఉపాధ్యాయులుపైన ప్రభుత్వ వ్యతిరేక దోరణి బోధనేతర పనులతో విద్యార్థులుకు వాటిల్లుతున్న నష్టాలు గురించి సుదీర్ఘ చర్చ జరిగింది. సంఘ విస్తరణకై మండల జిల్లా స్థాయిలో కార్యవర్గాల నియామకం గురించి రాష్ట్ర నాయకులు తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో తిరుపతి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బాబు, వెంకటముని, సెక్రటరీ సురేష్, కన్వీనర్ రవీంద్ర, కిరణ్, నాథముని, సుబ్బారెడ్డి, సురేంద్రరెడ్డి , రవీంద్రరెడ్డి , ఆనందనాయుడులు పాల్గొన్నారు.

## సీపీఎస్‌తో ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలకు పరిష్కారం

కలికిరి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:

సీపీఎస్ రద్దు పాత పెన్షన్ పునరుద్దరణతో ఉపాధ్యాయ, ఉద్యోగులకు న్యాయం జరుగుతుందని ఏపీసీపీఎస్ఈఏ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యవర్గ సభ్యులు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు పచ్చార్ల సుధాకర్‌తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి నివాసంలో చర్చించారు. ప్రభుత్వం సీపీఎస్ రద్దు చేస్తామని చేయకుండా జీపీఎస్ అని ఉద్యోగులను, ఉపాధ్యాయులను మోసం చేయడం తగదన్నారు. తెదేపా ప్రభుత్వం రాగానే సీపీఎస్ రద్దు చేయాలని అధినేత చంద్రబాబుతో చర్చించి ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జయప్రకాష్, రిజ్వాన్, అల్తాఫ్, రమణయ్య, శ్రీదర్‌కుమార్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కొలతకు రావాలంటే కొనుగోలు చేసినంత ఇవ్వాల్సిందే

ఇది ఓబులవారిపల్లి సర్వేయర్ తీరు : సి.పి.ఐ నాయకులు

రాజంపేట/ఓబులవారిపల్లె, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:




ఓబులవారిపల్లె మండల సర్వేయరు, భూములు కొలతలకు రావాలంటే భూమి కొనుగోలు చేసినంత ఇచ్చుకోవాల్సిందేనని, లేదంటే కొలతలకు వచ్చే ప్రసక్తే లేదని, సి.పి.ఐ నాయకులు మహేష్, చిన్నయ్యలు అన్నారు. ఆదివారం వారిరువురు ప్రభాత వార్తతో మాట్లాడారు అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె మండలంలోని సర్వేయర్ తీరు చాలా దారుణంగా ఉందన్నారు. ప్రభుత్వ భూములు కొలవాలంటే వారి చుట్టూ వందల సార్లు తిరిగిన, చలానాలు, కట్టిన చివరకు తాసిల్దార్ ఆదేశించిన సర్వేరు లెక్కపెట్టే పరిస్థితిలో లేరన్నారు. ఇప్పటికే ప్రభుత్వ భూములు, పేద రైతులకు కొలతలు, ఏడాదికాలంగా నిలిచిపోయి ఉన్నాయన్నారు. సర్వే చేయించాలనుకుంటే ముందే ప్యాకేజీ మాట్లాడుకోవాలని, లేదంటే సర్వే చేసే ప్రసక్తే లేదని తగెసి చెప్పున్నారన్నారు. పేదల పట్ల ఈమె వ్యవహరిస్తున్నట్లు దురుసు ప్రవర్తన, తీరుతెన్నులు వారిని భయాందోళనకు గురిచేస్తున్నాయని తెలిపారు. సర్వేయరు ప్రైవేట్ భూముల పట్ల, వివాదస్పధ భూముల పట్ల కొలతలకు పరుగ పరుగున వెళుతుందన్నారు, అలాంటి రైతులైతే వీరికి ప్యాకేజీ అమౌంటు ఒప్పందం కుదుర్చుకొని కొలతలు వేయించుకోవడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు ఈ సర్వే ద్వారా ఎక్కడ భూమి వివాదాలు సమసిపోయిన దాఖలాలు లేవన్నారు. దీరు కొలతకు వెళ్తే ఖచ్చితంగా కలహాలు చోటు చేసుకోవాల్సిందని వారు తెలిపారు. ఒకరి పక్క కమిట్ అయితే అది ఎంత అన్యాయమని తెలిసినా ఎదుటివారిని బెదిరించైనా ఆ భూమిని కొలిచేందుకు ప్రయత్నం చేసి స్కెచ్చు తారుమారు చేసేందుకు కూడా సిద్ధమవుతున్నారు. ఇప్పటికే మండంలో అనేక ప్రాంతాల్లో ఈ సర్వే వలన నానా సమస్యలు ఏర్పడి రైతులు మధ్య విభేదాలు చోటుచేసుకుని ఘర్షణలకు తావుతీశాయన్నారు పేదలకు పలకని, ప్రభుత్వ భూములు కొలవని, పై అధికారిని లెక్కబెట్టని, ఈ సర్వేయర్ పై జిల్లా స్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు లేని చో సి.పి.ఐ ఆధ్వర్యంలో మండల స్థాయి మొదలుకొని జిల్లా స్థాయి వరకు సర్వేయరు చేసిన అవినీతి, అక్రమాల పట్ల ధర్నాలు చేపడతామని, సోమవారం సర్వే అక్రమాలు, అవినీతి, ప్రవర్తన, తీరు పట్ల కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామనివారు తెలియజేశారు.

# గంగాపురం లక్ష్మీ చెన్నకేశవ స్వామి



అత్యంత ప్రాచీన ఆలయాలలో గంగాపురం చెన్నకేశవ స్వామి ఆలయం ఒకటి. ఇక్కడి మూలవిరాట్టు శంఖం, చక్రం, గద, కమ లాలను ధరించి భక్తులకు సాక్షాత్కరిస్తాడు. కృత యుగంలో ఒక విష్ణుభక్తుడు స్వామి కోసం తపస్సు చేయగా ఆయన తపస్సుకు మెచ్చిన విష్ణుమూర్తి ప్రత్యక్షమై ఏం వరం ఆవాలో కోరుమంటాడు. ఆ భక్తుడు 'నేను ఒక దేవాలయాన్ని నిర్మించాలను కుంటున్నాను. అందులో మీరు చెన్నకేశవ్డుడిగా కొలువ్డదీరి నన్ను అనుగ్రహించమని' వేడుకున్నాడు. అందుకు విష్ణుమూర్తి కొలువ్దదీరేందుకు సమ్మ తిస్తాడు. ఆలయ నిర్మాణం పూర్తికాగానే ఆ భక్తుడు ఆలయ నిర్మాణానికి అయిన ఖర్చులను లెక్కిస్తాడు. దాంతో ఆగ్రహించిన విష్ణుమూర్తి దేవ శిల్పులను పిలిచి మరో ఆలయాన్ని కట్టమని చెప్పి, అందులో చెన్నకేశవ్డుడు స్వయంభూగా వెలసి పూజలందు కుంటున్నాడు. ఆ ఆలయమే నేటి మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం గంగాపురంలోని లక్ష్మీ చెన్నకేశవ ఆలయం. గంగాపురం చాళుక్య చక్రవర్తుల ఉపరాజధానిగా వెలసింది. క్రీ.శ. 11వ శతాబ్దంలో ఈ గ్రామాన్ని త్రైలోక మల్లకేశవపురంగా పిలిచేవారని పశ్చిమ చాళుక్య శాసనాల ద్వారా తెలుస్తున్నది. పశ్చిమ చాళుక్య రాజు మొదటి త్రైలోక్యమల్ల సోమేశ్వరుడు గంగాపురంలోని లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయాన్ని పునర్నిర్మించాడు. పశ్చిమ చాళుక్య రాజులు వైజయంతి పురాన్ని రాజధానిగా, గంగాపురాన్ని రెండో రాజధానిగా చేసుకుని పాలించారు. బాదామి చాళుక్యులు, కళ్యాణి చాళుక్యులు, రాష్ట్రకూట వంశీయుల కాలం, కందూరు చోడుల కాలంతోపాటు కాకతీ, గోన, మల్యాల, పద్మనాయకాది రాజవంశీయుల పాలనలో గంగాపురం ప్రముఖ పట్టణంగా వెలుగొందింది. క్రీ.శ.1091 సంవ త్సరం నాటికే లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయం ప్రసిద్ధి.

## కార్యదీక్షాపరులు డాక్టర్ నాగుల అంకన్న



బద్వేలు, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :

కార్యదీక్ష కలిగిన నాగుల అంకన్న ఆదర్శనీయమైన పాలన అందించి రాయలసీమ విశ్వవిద్యాలయ అభివృద్ధికి కృషిచేశారని జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి అన్నారు. కర్నూలు జిల్లాలోని రాయలసీమ విశ్వ విద్యాలయానికి నూతన రిజిష్ట్రార్‌గా నియమితులైన యోగివేమన విశ్వద్యాలయం ఆంగ్ల శాఖ సహ ఆచార్యులు డాక్టర్ నాగుల అంకన్నను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ వైవీయూలో ప్రవేశించి అసోసియేట్ ప్రొఫెషర్‌గా ఎదిగిన అంకన్న విశ్వవిద్యాలయంలో వసతిగృహం అధికారిగా క్యాపటివ్ సెల్ డైరెక్టర్‌గా డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్ సభ్యులుగా, ఎగ్జామినేషన్ బ్రాంచ్ సూపరింటెండెంట్‌గా పలు పరిపాలనా పరమైన విధులను విజయవంతంగా పూర్తి చేశారన్నారు. గౌరవాధ్యక్షులు హనుమంతరావు మాట్లాడుతూ అంకన్న సేవలు మరువలేనివని తెలిపారు.

## ఘనంగా పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



బద్వేలు, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :

పట్టణంలోని రత్నం ఇంగ్లీషు మీడియం పాఠశాల 2015-16 పదవతరగతి చదివిన విద్యార్థులు సమావేశమయ్యారు. ముఖ్య అతిథిగా హాజరైన పాఠశాల కరస్పాండెంట్ తలారి రత్నంను విద్యార్థులు ఘనంగా సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ 2015లో ఈ పాఠశాలలో విద్యనభ్యసించిన విద్యార్థులు ఉన్నతస్థాయికి చేరుకుని అటు పాఠశాలకు, ఇటు తల్లిదండ్రులకు మంచి గుర్తింపు తెచ్చారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులందరూ తమ పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు సుబ్బయ్య, ఉపాధ్యాయులు బైసాని ఈశ్వర్‌రెడ్డి, సురేష్, కొండారెడ్డి, శేషారెడ్డి, నాగేంద్ర, రమేష్, సరోజిని, రాజేశ్వరి పాల్గొన్నారు. అలాగే కార్యక్రమానికి సహకరించిన బైసాని లోకేష్ రెడ్డి, కొనిదెన విజయ్‌కుమార్, ఎం.వి. సాయి తదితర విద్యార్థులు కార్యక్రమానికి సహకరించారు.

## గ్రామీణ బంద్ జయప్రదం చేయండి



వేంపల్లె, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త ః

కార్మికుల హక్కులపై ఈనెల 16న నిర్వహించతలపెట్టిన గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్ పిలుపునిచ్చారు. ఆదివారం వేంపల్లెలోని బీటీ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సన్నాహ సమావేశం భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బల్లారపు రామాంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ కార్మికులు, రైతులకు బీజేపీ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. స్వామినాథన్ సిఫార్సు మేరకు రైతులు పండించే పంటలకు పెట్టుబడికి 50శాతం కలిపి మద్దతు ధర చట్టం చేయాలని కోరారు. లేబర్‌కోడ్‌లను రద్దు చేసి కార్మికులందరికీ కనీస వేతనం కింద రూ.26వేలు చెల్లించాలన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిలుపుదల, ఉపాధిహామీ పథకం 200 రోజులకు పెంచడం, కనీస వేతనం రోజుకు రూ.600 చెల్లించాలని కోరారు. వివిధ సంఘాలు ఈ బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా డిప్యూటి జనరల్ సెక్రెటరీ కె.సి.బాదుల్లా, జిల్లా నేత పి.చంద్రశేఖర్, సీపీఐ కార్యదర్శి వెంకటరాములు, భవన నిర్మాణ కార్మిక సంగం నేతలు బాలాజి, శ్రీను, చలపతి, ఆశావర్కర్ల నాయకులు సునంద, శోభారాణి, మమత, జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 14న డయల్ యువర్ డిఎం

బద్వేలు రూరల్ , ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :

ఈ నెల 14వ తేది డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహించనున్నట్లు బద్వేలు ఆర్టీసీ డిఎం శ్రీనివాసరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలనుంచి 11 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఆర్టీసీ ఆవరణలో నెలకొన్న సమస్యలు, అలాగే బస్సు వేళ్లల మార్పులు తదితర అంశాలపై ప్రయాణీకులు అభిప్రాయాలను తెలపవచ్చన్నారు. 9959225779 నంబరును సంప్రదించవచ్చన్నారు. అలాగే వాట్సాప్ మెసేజ్ కూడా పంపవచ్చని తెలిపారు.

## ఈ నెల 14న వైభవంగా సీతారాముల కళ్యాణోత్సవం

బద్వేలు రూరల్ , ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :

బద్వేలు పట్టణంలోని పోరుమామిళ్ల రోడ్డ రాజుగారివీధిలో వెలసిన శ్రీ సీతారామాంజనేయ స్వామి 11వ వార్షికోత్సవం వేడుకలను ఈ నెల 14వ తేది బుధవారం అంగరంగ వైభవంగా వేద పండితులు బ్రహ్మశ్రీ ఒరుగంటి సీతారామ శాస్త్రి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుంతుందని ఆలయ నిర్వాహకు లు అనిల్ ప్రింటర్స్ అండ్ గ్రాఫిక్స్ పూనిపర్తి అనిల్‌కుమార్ రాజు తెలిపారు. ఆ రోజు తెల్లవారుజామునుంచే ఆలయంలో గణపతి పూజ, అభిషేకం, కుంకుమా ర్చన ప్రత్యేక హోమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని కన్నుల పండువుగా నిర్వహించడం జరుగుతుందని కావున పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదంచేయాలని కోరారు. స్వామివారి కళ్యాణ మహోత్సవానికి అవసరమైన ఏర్పాట్లను ముందస్తుగానే చేపట్టడం జరుగుతుందపేర్కొన్నారు.

### వైభవంగా సీతారాముల కల్యాణం:

ఆలయ 11వ వార్షి కోత్సవం సందర్భంగా సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో 14వ తారీఖు బుధవారం 11 గంటల నుంచి శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమం వైభవోపేతంగా వేదపండితులు, మంగళవాయిద్యాల మధ్య నిర్వహించడం జరుగుతుందని, కావున పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు దర్శించుకోవాలన్నారు. కళ్యాణ మహోత్సవం అనంతరం భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.

## శ్రీ దుర్గాదేవి సమేత మల్లేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టా మహోత్సవం



బద్వేలు, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :

పట్టణంలోని పోలీసుస్టేషన్ ఆవరణలో ఉన్న శ్రీ కనకదుర్గాదేవి ఆలయ ప్రాంగణంలో శ్రీ దుర్గ దేవి సమేత మల్లేశ్వర స్వామి నూతన శివలింగ ప్రతిష్ట మహోత్సవం సోమవారం నుంచి వైభవంగా ప్రారంభం కానుంది. ఈ నెల 12వ తేది నుంచి 14వ తేది వరకు మూడు రోజుల పాటు అత్యంత వైబవంగా విగ్రహ ప్రతిష్టతో పాటు ఉత్సవ మూర్తుల సంప్రోక్షణ, కుంభాభిషేక మహోత్సవం, చండీయాగం నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను ఆలయ కమిటి ఆదివారం విడుదల చేసింది. సోమవారం గణపతి పూజతో ప్రారంభమయ్యే కార్యక్రమం మంగళవారం చండీహోమంతో పాటు ప్రత్యేక హోమాలు నిర్వహించి 14వ తేది శాంతిస్థాపన హోమాలు నిర్వహించనున్నారు. దీనికోసం ఇప్పటికే నిర్వాహకులు అసవరమైన ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు. కనకదుర్గాదేవి ఆలయంలో దుర్గాదేవితో పాటు మల్లేశ్వరస్వామి, శివలింగ ప్రతిష్ట కార్యక్రమం చేపట్టనున్నందున మూడు రోజుల పాటు అనేక కార్యక్రమాల ద్వారా వైభవంగా నిర్వహించేందుకు సర్వం సిద్దం చేశారు. అత్యంత ప్రసిద్ధి గాంచిన ఈ ఆలయంలో కోరిన కోరికలు తీర్చే అమ్మవారి అను గ్రహంతో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొంటారని భావించి నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేసేందుకు సిద్ధం చేశారు. దాతల సహకారంతో ఆలయ అభివృద్దికి మెరుగులుదిద్దడం జరిగిందన్నారు. ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు, సబ్‌జైలు సూపరింటెండెంట్ శ్రీహరి, దర్శి సుబ్బరాజ, వడ్లపూటి నాగభూషణం, మార్కెట్‌యార్డు డైరెక్టర్ పబ్బుతి చంద్రశేఖర్, ఇరిగేషన్ శాఖ ఏఈఈ ఊరిబిండి అశోక్‌కుమార్‌రెడ్డి, కాంట్రాక్టర్లు ఊరిబిండి మనోహర్‌రెడ్డి, బీరం రవిశంకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## యాత్ర సినిమా కోసమే హార్సిలీహిల్స్‌లో స్థలం

జనసేన రాయలసీమ కోకన్వీనర్ రాందాస్‌చౌదరి



మదనపల్లె, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :

యాత్ర-2 సినిమా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి అనుకూలంగా తీయడం వల్లే హార్సిలీహిల్స్‌లో రెండు ఎకరాల భూ కేటాయింపుకు ముఖ్యమంత్రి చట్టవ్యతిరేకంగా చర్యలు తీసుకొన్నారని జనసేన పార్టీ రాయలసీమ కోకన్వీనర్ రాందాస్‌చౌదరి తెలిపారు. ఆదివారం ఆయన కమ్మవీధిలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రికి కాని, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికికాని, నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్‌కాని సమాజం పట్ల, ప్రజల పట్ల, చట్టాల పట్ల ఏమాత్రం గౌరవంలేదనడానికి కారణం హార్సిలీహిల్స్‌లో భూ కేటాయించడమే నిదర్శనమన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ముఖ్యమంత్రి సినిమా తీయడం అదికూడా ఆయనకు అనుకూలంగా ఉండడం, ముఖ్యమంత్రి జైలులో ఉన్నప్పుడు, షర్మిల చేపట్టిన పాదయాత్రప్పుడు కాని, బాబాయ్ హత్య గురించి కాని యాత్ర సినిమాలో ఎలాంటి సీన్లు లేవని తెలిపారు. ఈ చిత్రం వల్ల లబ్ధిపొందానన్న కారణంతో డైరెక్టర్‌కు హార్సిలీహిల్స్‌లో భూ కేటాయింపు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు అడపా సురేంద్ర, చంద్రశేఖర్, లక్ష్మిపతి, గ్రానైట్‌బాబు, శంకరా, నగేష్, నారాయణ స్వామి, జంగాల గౌతం తదితరులు పాల్గొన్నారు.

# సమరశంఖం పూరించేందుకు వైసిపి శ్రేణులు సిద్ధం కావాలి

15న ఎన్నికల ప్రచారానికి శ్రీకారం : ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:



రాష్ట్రంలో 60రోజులలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలకు ఈనెల 15న ప్రచారం ప్రారంభిస్తున్న నేపథ్యంలో సమర శంఖం పూరించడానికి వైసిపి శ్రేణులు తనతో పాటు సిద్ధం కావాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం కొత్రపాడు రోడ్డులోని తన సొంత మైదానంలో ప్రొద్దుటూరు నియోజికవర్గ వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాశులు, సచివాలయ కన్వీనర్లు గృహసారథులు మరియు వాలంటీర్లతో ఆయన ఆత్మీయ సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సంధర్భంగా వైసిపి శ్రేణులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఈనెల 15న ముక్తి రామలింగేశ్వర స్వామి దేవాలయం నుండి ఎన్నికల ప్రచారం చేపడుతున్నామని తనతో పాటు వైసిపి శ్రేణులు కథం తొక్కాలని ఆయన పిలుపునిచ్చారు. రాబోయే రెండు నెలల పాటు అవిశ్రాంతంగా శ్రమించి అఖండ మెజార్టీతో గెలుపును సాధించేలా కృషి చేయాలన్నారు. అబద్ధాలతో ప్రచారం చేస్తున్న ప్రతిపక్షాన్ని తిప్పికొట్టాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. ఏనాడు పేద ప్రజా సమస్యల పట్ల మాట్లాడని టిడిపి నాయకులు అబద్ధాల అజెండాతో ప్రజలముందుకు వస్తున్నారని తెలిపారు. టిడిపి అపద్దాలను తిప్పి కొట్టి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలు అమలు చేసిన విధానం ప్రజలకు వివరించాలన్నారు. ప్రొద్దుటూరు నియోజికవర్గంలో ఏనాడు ప్రతిపక్ష పార్టీ ప్రజలకు ఆపదలోనూ తోడు లేరని ప్రజలకు వివరించాలన్నారు. కేవలం ఎన్నికలు ఆరు నెలలు ఉండగా టికెట్ సంపాదన కోసం నాన రకాల జిమ్మిక్కులు పోటిపడి నటిస్తున్నారని ఎద్దేవా చేశారు. 25సంవత్సరాలుగా అధికారంలో ఉండి ప్రొద్దుటూరు నియోజికవర్గాన్ని ఎలాంటి అభివృద్ధి చేయకపోగా తిరిగి మోసం చేయడానికి మాజీ ఎమ్మెల్యే వరద ప్రజల ముందుకు రావడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పట్టణ ప్రజల సమస్యలతో ఎందుకు రాలేదని నిలదీశారు. కనీసం నాలుగున్నర సంవత్సర కాలంలో కూడ ప్రతిపక్ష పార్టీ పాత్ర పోషించ లేకపోగా ప్రజలను గాలికి వదిలేశారని విమర్శించారు. వైఎస్ఆర్ కాంగ్రేస్ పార్టీ ఐదు సంవత్సరాల పాలనలో రెండు సంవత్సరాలు పరిస్థితులను ఎదుర్కొందన్నారు. మిగిలిన మూడు సంవత్సరాలలో ప్రొద్దుటూరు నియోజికవర్గంలో సుమారు 1000కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. అంతేకాకుండా పురపాలక సంఘం పరిధిలో 120కోట్లతో ప్రజలకు అవసరమైన అన్ని మౌళిక వసతులు ఏర్పాటుచేశామన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల ద్వారా ప్రతి ఇంటికి లబ్ది చేకూరి ఉందని ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలన్నారు. గత చంద్రబాబు ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి మోసం చేసిన వైనాన్ని ప్రజలకు గుర్తు చేయాలన్నారు. నిత్యం వైసిపి పథకాలను ప్రజలకు వివరించాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. రాబోయే ఎన్నికలలో ప్రొద్దుటూరు నియోజికవర్గంలో మొట్టమొదటి నియోజికవర్గంగా విజయ ఢంకా మోగించి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికి కానుకగా ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో పాల్గొన్న వైసీపీ శ్రేణులతో ఎన్నికల సమర శంఖానికి సిద్ధం అని నినాదాలు పలికించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైసిపి అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, రాయలసీమ పోలీస్‌కంప్లైంట్ అథారిటి సభ్యులు కాకర్ల నాగశేశారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, మండల అధ్యక్షుడు సానబోయిన శేఖర్‌యాదవ్, ఆప్కాబ్‌చైర్మెన్ మల్లెల ఝాన్సీరాణి, జడ్పీ వైస్‌చైర్మెన్ జేష్టాది శారద, వైసిపి మండల కన్వీనర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం

**కన్నుల పండువుగా 102 మంది ప్రత్యేక ఉభయదారులతో ప్రత్యేక అభిషేకం**
**అగ్నిగుండం ప్రవేశ కార్యక్రమంలో అమ్మవారిశాల కమిటి అధ్యక్ష దంపతులు**
**తెల్లవారుజామునుంచే వాసవిమాతను దర్శించుకున్న భక్తులు**







**బద్వేలు రూరల్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :**

శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం పురస్కరించుకొని మూడు రోజుల పాటు ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, సెక్రటరి కొలిశెట్టి నాగరాజ, ట్రెజరర్ చంద్రశేఖర్, గౌరవాధ్యక్షులు పీవిఎస్.ప్రసాద్, సాయిక్రిష్ణ, జాయింట్ సెక్రటరీలు వైభవ్ ప్రసాద్, సగలాసురేష్‌బాబు, వైస్ ప్రెసిడెంట్ మునగా చలమయ్య, దర్శి వెంకటేశ్వర్లు మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వాసవీ అమ్మవారికి వివిధ రకాల ప్రత్యేక పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం 102 మంది శాశ్వత ఉభయదాతలతో వాసవీ మాతకు ప్రత్యేక అబిషేకం కార్యక్రమాన్ని కన్నుల పండుగా నిర్వహించారు. అలాగే శాశ్వత ఉభయదాతలు సముద్రాల రాధాక్రిష్ణమూర్తి సతీమణి ప్రణీత కుటుంబ సభ్యులు అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ప్రసాదాలను అందజేశారు. ఆర్యవైశ్యుల కులదైవమైన శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెల్లవారుజామునుంచే పట్టణ పరిసర ప్రాంతాలలోని ఆర్యవైశ్యులు అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కలను తీర్చుకున్నారు. ఆలయ కమిటి సభ్యులు గతంలో ఎన్నడూ లేని విధంగా వాసవి మాత అమ్మవారికి వివిధ రకాల డ్రైఫుట్స్‌తోచేపట్టిన అలంకారం పలువురిని ఆకట్టుకుంది. అనంతరం అగ్నిగుండ ప్రవేశంలో ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కేవి.సుబ్బారావు, సతీమణి శర్వాణితో పాటు పలువురు కమిటి సభ్యులు, భక్తులు జై వాసవాంబ, జైజై వాసవాంబ అంటూ వాసవిమాతా అమ్మవారిని స్మరించుకుంటూ తమ భక్తిని చాటుకుంటూ అగ్నిగుండ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్యవైశ్యులకు తీర్థ, ప్రసాదాలు అందించడంతో అన్న ప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు బచ్చు సుబ్రమణ్యం, ప్రధానోపాధ్యాయులు ఎ.వి.రమణయ్య, మార్కెట్ యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, తులసి వెంకట శివనారాయణ, పబ్బతి సత్యనారాయణ, వాసవిక్లబ్ అధ్యక్షులు భార్గవ్ సెక్రటరీ సుధాకర్, ట్రెజరర్ కనమర్లపూటి వినోద్‌కుమార్, వనితాక్లబ్ అధ్యక్షురాలు జ్యోతిర్మయి, సెక్రటరీ పబ్బతి శ్రీదేవి, ట్రెజరర్ గొంట్ల కుమారి, మహిళా మండలి అధ్యక్షురాలు దేవతి లలిత , స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవి, భూ పాళం రాఘవేంద్ర, తులసి నాగరాజ, చంద్రశేఖర్,పైడిమర్రి సుబ్రమణ్యం , చింతకుంట రవి సుదర్శన్, ఆర్యవైశ్య వర్తక సంఘం, యువజన సంఘం వాసవి-వనితా మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.

## శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు



**పులివెందుల రూరల్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త ః**

పులివెందులలోని శిల్పారామంలో ఆదివారం సాయంత్రం వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పులివెందుల వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్ గోటూరు చిన్నప్ప సహకారంతో మాస్టర్ సూర్య, సూర్యడ్యాన్స్ అకాడమీ, మదనపల్లె శిష్య బృందంచే జానపద, వెస్టన్, నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. గణనాయకాయ గణదైవతాయ గణాధ్యక్షాయ ధీమహి, అదివో అల్లదవో, పల్సర్‌బైకు మీద రారా, ఎక్కుమామ బండెక్కుమామ, తదితర పాటలకు నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పులివెందుల మార్కెట్ యార్డు ఛైర్మన్ గోటూరు చిన్నప్ప, నృత్య శిక్షకుడు సూర్యకుమార్, పరిపాలనాధికారి సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

## టీడీపీ పాలనలో మైనార్టిలకు సంక్షేమ పథకాలు



**వేంపల్లె, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త ః**

టీడీపీ పాలనలో ముస్లిం మైనార్టిలకు అనేక సంక్షేమ పథకాలు మంజూరయ్యాయని, వైకాపా పాలనలో ముస్లిం మైనార్టిలకు ఒక సంక్షేమ పతకం కూడా అమలు కాలేదని టీడీపీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టరు మహమ్మద్ సబ్బీర్, మైనార్టి మండల కన్వీనరు తెలంగాణవలి, మైనార్టి జిల్లా ఉపాధ్యక్షుడు పూల అల్లాబకాష్‌లు అన్నారు. ఆదివారం వేంపల్లెలో వారు విలేకర్లతో మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాసా సోదరుడు అహమ్మద్ బాషా అధికారాన్ని ద్దం పెట్టుకుని ఏకవచనంతో శ్రీనివాసులురెడ్డి, మాధవిలపై మాట్లాడటం భావ్యం కాదన్నారు. పదవులు ఈరోజు ఉంటాయని, పదవులు పోయిన తరువాత పరిస్థితులు ఏ విధంగా ఉంటాయో అహమ్మద్‌బాషా గుర్తు పెట్టుకోవాలని చెప్పారు. చంద్రబాబు హయాంలో కడప జిల్లాలో హజ్‌హౌస్ నిర్మాణం చేసేందుకు రూ.25కోట్లు మంజూరు చేశారని, వైకాపా ప్రభుత్వం పాలనలో హజ్‌హౌస్‌కు రూ.2కోట్లు కూడా మంజూరు చేయించలేదన్నారు. జగన్ పాలనలో ఐదేళ్లలో ముస్లిం సోదరుల కోసం ఒక పథకాన్ని కూడా అమలు చేయలేదని విమర్శించారు. మెడికల్, ఇంజినీరింగ్ కళాశాలలు ప్రవేశపెట్టిన ఘనత టీడీపీకే దక్కుతుందని చెప్పారు. చంద్రబాబుపాలనలో మౌజన్, ఇమామ్‌లకు గౌరవవేతనం కల్పించారన్నారు. సంక్షేమ పథకాలతో పాటు మసీదు మరమ్మతులకు, స్మశాన ప్రహరీ గోడలకు కోట్లాది రూపాయలు కూడా నిధులు మంజూరు చేశారన్నారు. ఇకనైనా ఉప ముఖ్యమంత్రి, ఆయన సోదరుడు మా నాయకుల మీద అనవసరంగా నోరు జారకుండా ఉంటే మంచిదని చెప్పారు. వైకాపా పాలనలోనే ఎక్కువగా ముస్లిం సోదరులపై దాడులు జరగడంతో పాటు ముస్లింలకు చెందిన భూములు కూడా కబ్జా చేసిన సంఘటనలు ఉన్నాయని తెలిపారు. విలేకర్ల సమావేశంలో టీడీపీ నాయకులు ఇలియాజ్, పీరాసాహెబ్, మహబూబ్‌షరీఫ్, అల్లాబకాష్, డాక్టర్ కరిముల్లా, వెల్డింగ్ బాషా, అబ్దుల్, మహమ్మద్, ఇనయతుల్లా పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం



**మైదుకూరు పిబ్రవరి 11,ప్రభాత వార్త :**

ఆర్యవైశ్యుల కుల దేవత అయిన శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం మైదుకూరులో ఆర్యవైశ్యసభ అధ్యక్షులు సూరిశెట్టి ప్రసాద్ గుప్త ఆధ్వర్యంలో అమ్మవారిశాలలో ఘనంగా నిర్వహించారు.అమ్మవారి ఆత్మార్పణ దినమైన మాఘమాసంలో విదియ తిథినాడు జరగడం ఆనవాయితీ. అందులో భాగంగా ఆదివారం ఉదయం నుండి మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం చతుర్వేద పారాయణం వంటి విశేష పూజ కార్యక్రమాలు జరిపారు.శ్రీవాసవి కన్యాకా పరమేశ్వరి చరిత్రకు ప్రతీకగా ఐదు మంది ఆర్యవైశ్య అమ్మాయిలను అమ్మవారి ప్రతి రూపంగా వేషాలు వేయించి వారితో అమ్మవారికి పూజలు చేయించిమంగళ స్నానాలు ఆచరించారు.తర్వాత యాగ జ్వాలతో హోమ గుండాన్ని వెలిగించి ఆ నిప్పుకనికలలో అమ్మవారికి ప్రీతీ పాత్రమైన ఆత్మార్పణ సంఘటనను తలపించేల అమ్మవారి మైనపు ప్రతిమను గుండ ప్రవేశం చేయించిన తర్వాత అమ్మవారి ప్రతీకలుగా ఉన్న ఐదు మంది కన్యలు వాసవి మాత జయజయ నినాదాలతో భక్తి శ్రద్దలతో గుండంలోని నిప్పు కనికల మీద నడుస్తూ ఉండగా అమ్మవారి కృపకోసం మాగతా వారుకూడా వారిని అనుసరించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్యులతో పాటు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కమిటీ సభ్యులు ఎలిశెట్టి ప్రసాద్, దోంతు వెంకటసుబ్బయ్య,పెండేకంటి సంజీవ్ కుమార్,దరిశా సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా ఓటర్ల సమగ్ర సర్వే

**పులివెందుల టౌన్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త ః**



పులివెందుల పట్టణ పరిధిలోని ఆయా వార్డుల పరిధిలో బూత్‌కమిటి ఆధ్వర్యంలో ఇంటింటా ఓటర్ల సమగ్ర సర్వే ఆదివారం నిర్వహించారు. ఇందులో భాగంగా పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని నాల్గవ వార్డులో కౌన్సిలరు కిషోర్, పదో వార్డులో మున్సిపల్ వైస్‌ఛైర్మన్ హాఫీజ్, 20వ వార్డు పరిధిలోని కౌన్సిలరు శ్యామలాదేవిల ఆధ్వర్యంలో ఇంటింటా సమగ్ర సర్వేలో భాగంగా 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటుహక్కు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించారు. వందేళ్లు పైబడిన వారు, వికలాంగులు, తదితర వాటిని పరిశీలించారు.

## ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు తెలపాలి

**పులివెందుల రూరల్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త ః**



పులివెందుల నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పారదర్శక ఓటరు జాబితాను రూపొందించామని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో వెంకటేశులు పేర్కొన్నారు. ఆదివారం ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ ఈ జాబితాపై ఏవైనా అభ్యంతరాలుంటే అధికారుల దృష్టికి తెస్తే ఎప్పటికప్పుడు సవరించడం జరుగుతుందన్నారు. గతనెల 22న ఓటర్ల తుది జాబితా ముసాయిదా విడుదల చేశారన్నారు. పులివెందుల నియోజకవర్గంలో 301 పోలింగ్ స్టేషన్ల తుదిజాబితాను అన్ని రాజకీయ పార్టీలకు సమాచారం అందించామన్నారు. ఎలక్టోరల్ రోల్ ప్రత్యేక సవరణ 2024 ప్రకారం పురుషులు 110829, మహిళలు 116605, ట్రాన్స్‌జెండర్లు 19మంది కలిపి మొత్తం 227453మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. అలాగే 403మంది సర్వీసు ఓటర్లు ఉన్నట్లు తెలిపారు.

## గొలుసు చోరీ కేసులో నిందితుడు అరెస్టు



**పులివెందుల, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త ః**

పులివెందుల టౌన్ కదిరిరోడ్డులో గత నెలలో చోటు చేసుకున్న చోరీ కేసులో నిందితుడ్ని అదుపులోకి తీసుకుని అతని నుండి గొలుసులు స్వాధీనం చేసుకున్నట్లు పులివెందుల డీఎస్పీ వినోద్‌కుమార్ పేర్కొన్నారు. ఆదివారం పులివెందుల అర్బన్ పోలీసుస్టేషన్‌లో సీఐ శంకర్‌రెడ్డి, ఎస్సై అరుణ్‌రెడ్డిలతో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. మహిళ ఒంటరిగా ఉండగా మాస్కు ధరించి కత్తి చూపించి మహిళపై దాడి చేసి ఆమె మెడలోని రెండు బంగారు గొలుసులను లాక్కుని అక్కడి నుండి పారిపోయాడన్నారు. బాధిత మహిళ ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన సిబ్బంది ముద్దనూరు రింగ్‌రోడ్డులో ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించగా మల్లేల వెంకటేష్ అని కదిరిరోడ్డులో బంగారు చోరీ చేసినట్లు అంగీకరించాడన్నారు. అతని వద్ద నుండి బంగారు గొలుసులు స్వాధీనం చేసుకున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం



**మైదుకూరు పిబ్రవరి 11, ప్రభాత వార్త :**

మైదుకూరు -ప్రొద్దుటూరు రోడ్డులోని శ్రీలక్ష్మీనరసింహ రైస్ మిల్లు సమీపాన ఆదివారం మద్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ప్రొద్దుటూరు నుండి మైదుకూరు వెళ్తున్న మోటారు బైకును వెనుక నుండి అతివేగంగా వస్తున్న స్విఫ్ట్ డిజైరు కారు ఢీకొనడంతో ఎగిరి కింద పడి అక్కడికక్కడే మరణించినట్లు తెలిపారు.ప్రొద్దుటూరులోని గాంధీ రోడ్డులో గల సాయి ఇమేజస్ స్టూడియో ఓనరు నిప్పాని సాయి లక్ష్మీ నాథరావు (39)గా గుర్తించారు. వృత్తి రిత్యా ప్రొద్దుటూరు నుండి మైదుకూరు వస్తున్నట్లు తెలిపారు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చెస్తూన్నారు.

## సంగీత ప్రపంచానికి రారాజు ఘంటసాల

**- ఘనంగా ఘంటసాల 50వ వర్ధంతి వేడుకలు**

**దువ్వూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:**

కురుక్షేత్ర మహా సంగ్రామంలో కృష్ణ పరమాత్మ అర్జునుడికి ఉపదేశించిన భగవద్గీత మధురామృతాన్ని ఘంటసాల తన గానంతో తెలుగు వారికి వీనుల విందు గావించారని రాగ రంజని ఆర్కెస్ట్రా నిర్వాహకులు మచ్చా నరసింహాచార్య, అంజిలు గుర్తు చేశారు. ఘంట సాల 50వ వర్ధంతి సందర్భంగా ఆదివారం కడప కోఆపరేటీవ్ కాలనీలోని నెహ్రూ పార్కులో ఉన్న ఘంటసాల విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు. శ్రీరంగరంజని ఆర్కెస్ట్రా ఆధ్వర్యంలో సినీ సంగీత విభావరి నిర్వహించారు. అనంతరం ఆలపించిన ఘంటసాల పాటలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు సినిమా సంగీత దర్శకుడు, నేపథ్య గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు తెలుగు వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. స్వరకల్పనతో జనాన్ని మంత్రముగ్దుల్ని చేశారని గుర్తు చేశారు. తేనెలూరు గళంతో పరవశింపజేశారని సంగీత ప్రపంచానికి రారాజుగా వెలిగిపోయారు. అందుకే అమర గాయకుడయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో రఫీ ఏకే స్వామి, రామానుజం, కిశోర్ పాల్గొన్నారు.

## శిల్పారామంలో సాంప్రదాయాల నృత్యం



**కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:**

కడప శిల్పారామంలో చిన్నారుల సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు వీక్షకులను అలరించారు. ఆదివారం కడప శిల్పారామంలో శిల్పకళా వేదికపైన కడప విజయశాంతి ముద్ర డ్యాన్స్ అకాడమీకి చెందిన విద్యార్థులు తమ సాంప్రదాయ వస్త్రధారణలతో నృత్య ప్రదర్శనలు చేశారు. మరి కొంత మంది చిన్నారులు స్టెప్పులు అలరించారు. ఇన్ నృత్య ప్రదర్శనలను శిల్పారామం పర్యవేక్షక అధికారి శివప్రసాద్‌రెడ్డి పర్యవేక్షించారు.

## 50 కుటుంబాలు తెదేపాలో చేరిక



**జమ్మలమడుగు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:**

జమ్మలమడుగు మండలం పి.బొమ్మేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని బొమ్మేపల్లి ఒంటిమిదే, బీఆర్ కొట్టాల గ్రామంలో సుమారు 50 కుటుంబాలు తెదేపాలో చేరడంతో తెదేపా నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ వారిని సాదరంగా ఆహ్వానించి పార్టీ కండువా వేశారు. రాబోయేది తెదేపా ప్రభుత్వమని పార్టీని నమ్ముకున్న వారికి తగిన గుర్తింపు ఉంటుందని ఆయన భరోసా కల్పించారు. బొమ్మేపల్లి గ్రామంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ శివనాథ్‌రెడ్డి, జమ్మలమడుగు మండలం తెదేపా బాధ్యులు నాగేశ్వర్‌రెడ్డి, బొమ్మేపల్లి గ్రామ పంచాయతీ నాయకులు సూర్యనారాయణరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, పెద్దిరెడ్డి జంబాపురం వేమ నారాయణరెడ్డి, ముర్రాబాల పుల్లారెడ్డి, మోహన్‌రెడ్డి, రాయల్ కిరణ్, పొన్నతోట శ్రీనివాసులు, అంబవరం రామయ్య, తెదేపా, జనసేన నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు, బొమ్మేపల్లె గ్రామం ప్రజలు పాల్గొన్నారు.

## పద్మశ్రీ ఘంటసాల సేవలు చిరస్మరణీయం

**ఘనంగా పద్మశ్రీ ఘంటసాల 50 వ వర్ధంతి**



**బద్వేలు రూరల్ , ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :**

పద్మశ్రీ ఘంటసాల 50వ వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివారం నెల్లూరు రోడ్‌లోని స్థానిక సంగీత సేవా సంస్థ పద్మశ్రీ ఘంటసాల లలిత కళా పరిషత్‌లో అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం సంస్థ అధ్యక్షులు ఎస్.ఎస్.దావూద్, సీనియర్ పాత్రికేయులు గానుగపెంట నరసింహులు, కోశాధికారి రూపరాజు ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ అమర గాయకుడు ఘంటసాల అని కొనియాడారు. అత్యంత అరుదైన సంగీత బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన ఘంటసాలకు సరియైన గుర్తింపునిస్తూ ఆ మహా గాయకునికి భారతరత్న పురస్కారం ప్రకటించడం ఎంతైనా సముచితం అని ముక్తకంఠంతో కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. పద్మశ్రీ ఘంటసాల సేవలు చిరస్మరణీయం అని, నేటి యువత వారి అడుగు జాడల్లో పయనించాలని, వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయుడు చాటకొండు సుబ్బారావు, రామలక్ష్మణుడు పాల్గొన్నారు.

## విశ్వకర్మ శిక్షణలో మహిళలకు మౌళిక సదుపాయాలు కరువు!



**ఖాజీపేట,ఫిబ్రవరి 11,ప్రభాతవార్త:**

విశ్వకర్మ పథకం నిర్వహణలో నిర్వాహకులు పూర్తిగా విఫలమయ్యారని బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి మాచనూరు సుబ్బారాయుడు అన్నారు.ఆదివారం ఆయన స్థానిక రవీంద్రారెడ్డి కాలేజీలో కుట్టు మిషన్ సెంటర్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన ఈ పథకం ద్వారా మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ నేర్పించి వారి కుటుంబాలకు ఆసరాగా నిలవాలని ఉద్దేశంతో ఈ మహత్తర కార్యక్రమం చేపట్టారన్నారు. ఈ సెంటర్లో వచ్చిన మహిళలకు కనీసం మౌలిక సదుపాయాల కల్పనలో నిర్లక్ష్యం వహిస్తున్నారని పెర్కొన్నారు.ఇప్పటివరకు మూడు బ్యాచ్ లు శిక్షణ పూర్తి చేసుకున్నప్పటికీ వారికి పని నేర్పడానికి ఒకరిని కూడా నియమించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ పథకాన్ని నీరుగార్చే విధంగా ఉందన్నారు.ఈ పథకాన్ని నీరుగార్చే విధంగా పనిచేస్తున్నారని సెంటర్ నిర్వాహకులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సెంటర్లో ప్రస్తుతం 70 మంది మహిళలు శిక్షణ తీసుకుంటుండగా వారికి కేవలం రెండు మిషన్లు ఏర్పాటు చేయడం విడ్డూరంగా ఉంది పని నేర్చుకునే విధానాన్ని కల్పించకుండా సెంటర్ నిర్వాహకులుకుయుక్తులు పన్నుతున్నారని మండిపడ్డారు. శిక్షణ 15 నుంచి 18 రోజులు ఇవ్వాల్సి ఉండగా వారం రోజులకే పరిమితం చేయడం,ఏమిటని ఆయన ప్రశ్నించారు.శిక్షణ నేర్చుకునే సమయంలో ప్రతి మహిళకు రోజుకు రూ 500 చొప్పున చెల్లిస్తామని కేంద్ర ప్రభుత్వం చెప్పినప్పటికీ వారికి కనీస భోజన వసతి కూడా కల్పించకుండా ఇంటి దగ్గర నుండి భోజనం తెచ్చుకోమని చెప్పడం ఏమిటన్నారు.శిక్షణ పట్ల ఉన్నాతాధికారులు తక్షణం స్పందించి నిర్వాహకుల పై చర్యలు తీసుకోవాలని సుబ్బారాయుడు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మీదేవి పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఆధ్వర్యంలో పలు కుటుంబాలు చేరిక



**బద్వేలు, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :**

మున్సిపాలిటీ పరిధిలోని రఘునాథ పురం గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు.రఘునాథ పురం గ్రామానికి చెందిన గుజ్జా ఓబయ్య, ఓబుళదాసు, శ్రీనివాసులు, శివానంద, మూరారవి, మూరా విజయ్, సిద్దయ్య, శీలి శ్రీనివాసులు, వెంకటయ్య, మోహన్ లతో పాటు పలు కుటుంబాల వారు టీడీపీ తీర్థంపుచ్చుకున్నాయి. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే విజయమ్మ మాట్లాడుతూ నియోజకవర్గంలో టీడీపీకి పూర్వ వైభవం వస్తుందని నాయకులకు, కార్యకర్తలకు ఎప్పటికీ అండగా ఉంటామన్నారు. వైసీపీ నాయకుల అరాచకాల వలనే అనేకమంది టీడీపీలో చేరుతున్నారని వారందరికీ స్వాగతం పలుకుతున్నామని ఆమె అన్నారు. అనేకమంది టీడీపీలో చేరేందుకు సిద్దంగా ఉన్నారని ఎన్నికల సమయానికి ముఖ్యమైన నేతలు చేరే అవకాశం ఉందన్నారు. వైసీపీ పాలనపైన అసమ్మతి ఎక్కువవుతోందని చంద్రబాబు వలనే అభివృద్ధి సాధ్యమని భావించిన అనేకమంది టీడీపీవైపు చూస్తున్నారన్నారు. గతంలో టీడీపీకి ఏవిధమైన పూర్వ వైభవం ఉండేదో ఈ ఎన్నికలలో తమ సత్తా చాటుతామన్నారు. ఈ కార్యక్రమంలో నరసింహనాయుడు, వెంగళరెడ్డి, నారాయణరెడ్డి, చెన్నారెడ్డి ,చెన్నయ్య, బయన్న , గిద్దలూరు వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి నుండి టిడిపిలోకి 60 కుటుంబాల చేరిక



**ఖాజీపేట,ఫిబ్రవరి 11,ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన ఆంజనేయ కొట్టాల్ పంచాయతీ కొత్త పుల్లూరు ఎస్సీ కాలనీ,ఎస్టీ కాలనీ నుంచి వైయస్సార్సీపీ నాయకులు శీలం చెన్నయ్య,మీసాల నాగరాజు,శీలం శివ,శీలం బాబ్జి మీసాల శివశంకర్ ,మీసాల నాగ సుబ్బయ్య మీసాల నవీన్,పెద్దరామయ్య సుబ్బరాయుడు,బుజ్జి రామ్మోహన్,బలరాం,వారి అనుచర వర్గం 60 కుటుంబాలు వైఎస్ఆర్సిపి పార్టీ నుండి తెలుగుదేశం పార్టీలోకి తెలుగుదేశం పార్టీ మైదుకూరు నియోజకవర్గ ఇన్చార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో చేరారు. అనంతరం పుల్లూరు ఎస్సీ,ఎస్టీ కాలనీలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు లక్ష్మిరెడ్డి జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ పందిటి మలోత్తా ఎంపిటిసి భాస్కర్ రెడ్డి,సర్పంచ్ కొంగాని వెంకటసుబ్బయ్య,తుట్టే రాము యాదవ్,బండి వెంకటేశ్,ఈశ్వర్,క్లస్టర్‌ఇంచార్జ్ వీరయ్య,నాయకులు పాల్గొన్నారు.

## చంద్రబాబు పాలనలోనే ప్రజా సంక్షేమం ప్రొద్దుటూరు అభివృద్ధి సాధ్యం



**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:**

ప్రొద్దుటూరు నియోజికవర్గంలో ప్రజాసంక్షేమం, అభివృద్ధి చంద్రబాబు పాలనలోనే సాధ్యమని టిడిపి ఇన్చార్జ్ జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి సతీమణి మౌనికా రెడ్డి, సోదరి హరితారెడ్డిలు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక 38వ వార్డులో నిర్వహించిన బాబుష్యూరిటీ భవిశ్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి సంక్షేమం మీద ఖర్చు చేసిన నిధులు సమానంగా అభివృద్ధి మీద ఖర్చు చేస్తేంటే రాష్ట్రం అభివృద్ధి చెందేదని తెలిపారు. రాష్ట్రంలో ప్రజలందరి జీవితాల్లో అభివృద్ధి వెలుగులు రావాలంటే బాబు పాలన రాష్ట్రంలో రావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ప్రొద్దుటూరు ఎమ్మెల్యేగా డాక్టర్ జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో 38వ వార్డు ఇంచార్జీ సునీల్‌కుమార్, ఇట్టే చౌడమ్మ, ఇట్టే సుజాత, గంజికుంట ఆంటనేయులు, 34వ వార్డ్ సుబ్బరాయుడు, 40వార్డ్ పల్లా లక్ష్మిదేవి, 39 పాణ్యం సుబ్బరాయుడు, 34వార్డ్ ఇంచార్జీ రాఘవ, 41వ వార్డ్ శూలం లక్ష్మిప్రసాద్, నరసింహ, పట్నం మాబాష, గౌస్ మొహీద్దీన్, ద్వారకానగర్ సుధాకర్ యాదవ్, మార్తల ప్రతాప్‌రెడ్డి మరియు ఉక్కు సైనికులు టిడిపి నాయకులు, నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

## బిసిల ఐక్యత వర్ధిల్లాలి

**- అన్నమయ్య జిల్లా నూతన అధ్యక్షులు నరసింహాచారి**



**రాయచోటి, ఫిబ్రవరి 11, ప్రభాత వార్త :**

అన్నమయ్య జిల్లాలో రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో పార్టీలకతీతంగా బిసి అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని అన్నమయ్య జిల్లా నూతన అధ్యక్షులు దువ్వూరు నరసింహాచారి పిలుపునిచ్చారు. ఆదివారం రాయచోటి పట్టణం మదనపల్లి రోడ్డు అజయ్ పంక్షన్ హాల్‌లో బిసిల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా టిడిసి బిసి సాధికార సమితి పాలేఏకరి రాష్ట్ర కన్వీనర్ గురిగింజకుంట శివప్రసాద్‌నాయుడు (గుట్టబాబు) పాల్గొన్నారు. ఈ సమావేశంలో అన్నమయ్య జిల్లా బిసి సంఘ నూతన అధ్యక్షునిగా దువ్వూరు నరసింహాచారిని ఉపాధ్యక్షునిగా గోవిందుల సుధాకరను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నరసింహాచారి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పార్టీలకతీతంగా జనాభా ప్రాతిపదికన బిసిలకు ఎన్నికలలో సీట్లు కేటాయించాలని సూచించారు. బిసిల ఓట్లతో పెత్తనం చేయడాన్ని అడ్డుకొని బిసిలంతా ఏకతాటిపై నిలవాలన్నారు. బిసిలలో రాజకీయ చైతన్యం తీసుకరావాలనే ఉద్దేశంతోనే బిసిల ఐక్యత సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాయచోటి నియోజకవర్గంలో 65 శాతం ఓట్లు బిసిలు ఉన్నాయని, అన్ని పార్టీలు బిసి అభ్యర్థికి సీటు కేటాయించాలని సూచించారు. 65 శాతం ఉన్న బిసిలకు రాయచోటి అసెంబ్లీ సీట్ ఎందుకు కేటాయించారని ప్రశ్నించారు. ప్రతి ఒక్కరు బిసి నాయకుడు మహాశక్తిగా ఎదిగి రాబోయే 15 సంవత్సరాలలో బిసిలే రాష్ట్రాన్ని పాలించే శక్తిగా ఎదగాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగే బిసి సమావేశాలకు ప్రతి ఒక్క బిసి సోదరుడు హాజరై తమ గళాన్ని వినిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాగార్జునచారి, లక్ష్మినారాయణ, రమేష్, జీవానందం, పల్లపు నాగార్జున, రేపన శివప్రసాద్, గోవిందు, మల్లిఖార్జున, సుబ్బరాజు యాదవ్, నాగేశ్వరరావు, ఈశ్వరయ్య, మహమ్మద్, పాలగిరి హబీబుల్లా, శ్రీనివాసులు, నరసింహులు, టి. నాగార్జున, బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.